RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
తెలంగాణ తల్లి
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 101 | ఆదివారం , జూలై 27 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-

### ప్రతి ఇంటికి వెలుగు ప్రజల గుండెల్లో

# కాంగ్రెస్

**ఉచిత కరెంటుపై పేదల నుండి ప్రశంసల జల్లు**



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** తెలంగాణలో ప్రతి ఇంటికి ఉచితంగా విద్యుత్ అందజేస్తూ పేద ప్రజలకు కొత్త వెలుగు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురుస్తోంది. గతంలో విద్యుత్ బిల్లుల ఊబిలో కూరుకుపోయిన కుటుంబాలు ఇప్పుడు ఆ భారం నుంచి విముక్తి పొంది నిశ్చింతగా జీవితం సాగిస్తున్నాయి. పేద కుటుంబాల నుంచి చిన్న చిన్న వ్యాపారుల వరకు ప్రతి ఒక్కరూ ఉచిత కరెంటుతో లాభపడుతున్నారు. దుకాణాల నిర్వాహకులు, ఇళ్లల్లో గృహిణులు అందరూ ఇదే మాట అంటున్నారు.

ఇదే నిజమైన ప్రజల ప్రభుత్వం ఇదిగత పాలనలో కరెంటు కోతలతో ఇబ్బ ఒదులు పడిన ప్రజలు,ఇప్పుడు ఇలాంటి ఇబ్బందులు లేవు పేదవాడి ఇంట్లో వెలుగులు నింపిన ప్రభుత్వం ఇది ఓటేసిన ప్రజలకు గౌరవంగా వారి జీవన ప్రమాణం పెరగాలని ప్రారంభించిన ఈ ఉచిత విద్యుత్ పథకం, ప్రజల్లో విశ్వాసం బలోపేతం చేసింది. ఇప్పుడు గ్రామా గ్రామానికి, ఊరూరా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు

మిగతా 2లో...

### సిద్ధాంత రాజకీయలు లేవు..

### స్విగ్గీ పాలిటిక్స్

# నడుస్తొన్నాయ్...



- తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్యత్రేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్‌ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్

మిగతా 2లో...

### భారత సైనిక వ్యవస్థ

# మరింత పటిష్టం

- భవిష్యత్ ముప్పను ఎదుర్కొనేలా వ్యూహం
- దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం
- సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి

మిగతా 2లో...



### కార్గిల్ యుద్ధవీరుల

# సంస్మరణ

- నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు.

2లో

### బనకచర్ల పేరుతో చంద్రబాబు

# కుట్రలు

- కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
- నికరజలాలే లేనప్పడే మిగులు జలాలు ఎక్కడివి
- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
- కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** సీఎం రేవంత్‌రె డ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు- చేసిన సదస్సులో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్‌ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర

మిగతా 2లో...

### అత్యంత విశ్వసనీయ

# నేతగా మోడీ



- గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి

మిగతా 2లో...



# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

- హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు

వివరాలు 2లో

### ఛత్తీస్‌ఘడ్‌లో

# ఎన్‌కౌంటర్

**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరోమారు ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి భారీగా ఆయుధాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికి సంబంధించి సమాచారం అందగా భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుకాల్పులు చోటు-చేసుకున్నాయి. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు- సమాచారం. ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాలకు మావోయిస్టులు పిలుపునిచ్చారు.

### గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన

# అవసరం ఉంది

- కాలానుగుణంగా జాగృతి పంథా మార్చుకుంటోంది
- ఎప్పడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి
- సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం
- లీడర్‌గా ఎదగాలనుకున్న వారికి జాగృతి అండ
- లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు.తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం

మిగతా 2లో...



### భారీ వర్షాలతో పొంగుతున్న

# వాగులు, వంకలు

- హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత
- పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం
- కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం

వివరాలు 2లో

### బిసి రిజర్వేషన్లపై

# ఎక్కడైనా చర్చకు సిద్ధమే

- కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం
- మంత్రివర్గంలో బిసిలకు పెద్దపీట వేయాలి
- బిజెపి మెదక్ ఎంపి రఘునంద్ రావు డిమాండ్



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్

మిగతా 2లో...

# రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

- వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా
- మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
- బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామా రావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు.

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

# సిద్ధాంత రాజకీయలు లేవు..

గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సంద ర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపర ంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయా ల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమ లుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవా రన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్ర మేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గా లని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాద మని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవు తాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు- జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు- ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు-చేసినట్లు- తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు- ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు- ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే-జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు- ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీ-నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

## హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు




**పనాజి,జూలై24:** గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

# కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

## నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని



**న్యూఢిల్లీ,జూలై26:**కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు- త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టు-దలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు.1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు- ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

### బిసి రిజర్వేషన్లపై ఎక్కడైనా

పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నా రని రఘునందన్ రావు ధ్వజమెత్తారు. నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని రఘునందన్ రావు సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం మళ్ళీ ఏర్పాటు చేయాలని, బిసిలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా ఆది సీనన్నా అని ప్రశ్నించారు.దేశానికి స్వాతంత్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ 250 మందిని ముఖ్యమంత్రులను చేస్తే అందులో 43 మంది మాత్రమే ఓబీసీలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ 68 మంది ముఖ్యమంత్రులను చేస్తే అందులో 21 మంది ఓబీసీలు ఉన్నారని పేర్కొన్నారు.

# బనకచర్ల పేరుతో చంద్రబాబు

చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు దిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపై నా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకో వాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమా నికి శ్రీకారం చుడతామని, అసవరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ-ఎంసీలు, ఏపీకి 513 టీ-ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ-ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీ-ఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుకుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు 400 టీ-ఎంసీలు వినియోగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లెక్క తేలకుండా బనకచర్ల ప్రాజెక్టు ఎట్లా కడుతావని రేవంత్ రెడ్డి అడుగాలి కదా అని ఆయన ప్రశ్నించారు. గోదావరి నీళ్ల లెక్క తేలకుండా, వాటా తేలకుండా రాత్రికి రాత్రి ప్రాజెక్టు కడితే తెలంగాణ ఊరుకోదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దీనికి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నా తెలంగాణ సమాజం ఒప్పుకోదని అన్నారు. నీళ్ల కోసం మరోసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుందని.. మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్టు కోసం రేవంత్ రెడ్డి సంతకాలు పెడితే కేసీఆర్ ఊరుకోడు.. రైతులు ఊరుకోరని అన్నారు. సుప్రీంకోర్టుకైనా వెళ్తాం.. రోడ్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ వాటాలో చుక్క నీటిని వదలుకోమని స్పష్టం చేశారు.ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని హరీశ్‌రావు అన్నారు. పోలవరం ప్రాజెక్టును కట్టి కృష్ణా పరివాహక ప్రాంతానికి నీటిని తీసుకెళ్తామని చెప్పారని తెలిపారు. 1980లో బచావత్ ట్రిబ్యునల్ 80 టీఎంసీలను కృష్ణా నదికి తరలిస్తే, నాగార్జునసాగర్ మీద ఉన్న 45 టీఎంసీలు తెలంగాణకు ఇవ్వాలని చెప్పారని అన్నారు. ఆ 45 టీ-ఎంసీలు మాకు ఇవ్వడానికి చంద్రబాబు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలో నాగరికత ఉంటు-ందని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా మనం దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. గోదావరి బనకచర్ల ద్వారా తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని హరీశ్‌రావు అన్నారు. దీనిపై గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ-ల్లో అవగాహన కల్పించారని తెలిపారు. పోతిరెడ్డి పాడు వెనుక కాంగ్రెస్ రెగ్యులటరే బనకచర్ల అని ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు తరలిస్తారని తెలిపారు. పోలవరం నుంచి 2 టీఎంసీల నీటిని తరలించేందుకే బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. గోదావరి నది ఏడు రాష్ట్రాల్లో ప్రవహిస్తుందని తెలిపారు. నదీపరివాహక ప్రాంతాల ఆధారంగా ట్రిబ్యునల్ నీళ్ల పంపిణీ చేస్తారని అన్నారు. ముగ్గురు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పాటు- చేస్తారని వివరించారు. ఏ రాష్ట్రానికి ఎన్ని నీళ్లు అవసరమో ట్రిబ్యునల్ కేటాయిస్తుందని తెలిపారు. ట్రిబ్యునల్ ఒక్కసారిగా నీటి కేటాయింపులు చేస్తే సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకోలేదని పేర్కొన్నారు. వరద జలాలతోనే బనకచర్ల కడుతామని చంద్రబాబు అంటు-న్నారని అన్నారు. కానీ ఇంకా నికర జలాల లెక్కే తేలలేదు, వరద జలాలు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చామని గుర్తుచేశారు. 240 టీఎంసీల నీళ్లు వాడుకునేలా 18రకాల అనుమతులు తీసుకొచ్చామని చెప్పారు. 2018లో కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలని చంద్రబాబు లేఖ రాశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాజెక్టులను చంద్రబాబు అడ్డుకున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ ఖమ్మంలో భక్తరామదాసు ప్రాజెక్టు 10 నెలల్లో పూర్తి చేశామని చెప్పారు. పాలేరు నియోజకవర్గానికి కేసీఆర్ సాగునీరు ఇచ్చారని అన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు 25 టీ-ఎంసీలు సరిపోతలేదని 40 టీ-ఎంసీలకు పెంచుకున్నామని తెలిపారు. దాన్ని కూడా 2015లో చంద్రబాబు ప్రభుత్వం లేఖ రాసిందని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి డిండి ప్రాజెక్టులను కూడా ఆపాలని బాబు లేఖ రాసిండని అన్నారు. ఇప్పుడేమో ఏపీ, తెలంగాణ రెండు కండ్లు అంటు-న్నాడని మండిపడ్డారు. నేను ఎప్పుడూ తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోలేదని చంద్రబాబు చెబుతున్నాడని గుర్తుచేశారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఊరుకోలేదని తెలిపారు. కేసీఆర్ మంచినీటి కోసం అంటూ రూ.30వేల కోట్లతో పాలమూరు ప్రాజెక్టును 80 శాతం పూర్తి చేశారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు.

# గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన

ఉందన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందు కెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే గానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదని కవిత అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యవస్థతోనైనా, ఎంతటి పెట్టుబడి వ్యవస్థతోనైనా జాగృతి నిలబడి పోరాడిందని కవిత పేర్కొన్నారు. జాగృతి లాంటి సంస్థలు తరచూ పుట్టవు, పుట్టినవి చరిత్రలో నిలవడం చాలా అరుదని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాక, ఒక ఉద్యమంగా ప్రజలలో పెంపొందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. అలాగే, నాయకత్వం అంటే హోదా కాదు.. ప్రజా స్పృహ అని పేర్కొన్నారు. ఇంట్లో ఉండే ఇల్లాలు మొదటి లీడర్.. అని మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.

# రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని



నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తితో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు.

# భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

## హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత
## పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం

**హైదరాబాద్,జూలై26:** హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు- నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు- ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది. దీంతో పాటు- మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు- ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది.

# పెట్టుబడులు లక్ష్యంగా సింగపూర్‌కు చంద్రబాబు

## వివిధ పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు

**అమరావతి,జూలై26:** రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టు-బడులు ఆకర్షించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించ నున్నారు. శనివారం రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జూలై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజుల పాటు- సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా సింగపూర్ లో పర్యటించనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సిఎం చంద్రబాబు బృందం...పర్యటనలో తొలి రోజు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## శోభ కిరాణా జెనెరల్ స్టోర్ ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శోభ కిరాణా జెనెరల్ స్టోర్ ను ప్రారంభించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్.అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ ను నాయకులను సన్మానించిన శోభా కిరాణా జనరల్ స్టోర్ నిర్వాహకులు.ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ పవన్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.వి మోహన్,మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు పూర్ణ,మల్లారెడ్డి, తిరుపతి,ప్రదీప్,మాధవ్ రావు, జితేందర్, రామ్ పర్వేష్, రవీందర్ రెడ్డి, సంపత్, బాలాజీ, రామ్, ఓం ప్రకాష్, బేతపూడి రాజు, మల్లేష్, రామ చారీ, కొండా బాబు,చారీ, స్వామి, బాల కోటయ్య, యజమానులు శోభ,ఉపేందర్,పవన్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బాన్స్ వాడలో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనం వాయిదా



**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 26 :**ఈనెల 27న ఆదివారం రోజున బాన్స్ వాడ పట్టణ%శీ%లో జరగాల్సిన మాలల ఆత్మీయ సమ్మేళనంను భారీ వర్షాలు కారణంగా వాయిదా వేస్తున్నాము , కార్యక్రమం కోసం తదుపరి తేదిని త్వరలో ప్రకటిస్తామని కార్యక్రమ నిర్వాహకులు మాల సంఘం తెలంగాణ వ్యవస్థపాకులు అయ్యాల సంతోష్, మాల సంఘం డివిజన్ అధ్యక్షులు మిర్జాపురం సాయన్న తెలిపారు. మాల సంఘ నాయకులు గమనించాలని ఆయన మాల సంఘం నాయకులకు మాల సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో దండు భూమేష్,బ్యాగరి రాములు,పుప్పల సైదయ్య,పాల గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జగదంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో





**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 26 :**కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండాలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని సేవాలాల్ జగదంబ మాత మందిరంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా కమిటీ అధ్యక్షులు సీతారాం నాయక్ రాథోడ్ కమిటీ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాకాలంలో మొదటి పండగ శిథిల భవాని, రెండో పండుగ తీజ్ అనంతరం వచ్చే శ్రావణ మాసంలో బజారులందరూ ప్రత్యేకంగా మాంసారాలను దూరంగా ఉంటూ శ్రావణ మాసంలో జగదాంబ సేవాలాల్ మందిరంలో భజన కీర్తనలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆలయంలో భోగ్ బండార్ కార్యక్రమాలు చేసి భక్తి శ్రద్దలతో దుర్గామాతను సేవాలాల్ మహారాజ్ ను జూలై మాసంలో మొక్కులు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ఉపాధ్యక్షులు జిల్లా కోర్ర రవి నాయక్ మండల అధ్యక్షుడు తారా సింగ్ నాయక్ ఉపాధ్యక్షులు రాం కిషన్ నాయక్ గూగులోత్ సురేష్ ఆలయ అర్చకులు మేగవత్ ధన్ సింగ్ నాయక్ ఫుల్ సింగ్ నాయక్ గంగారాం రవి నారాయణ ఏఐబిఎస్ఎస్ మండల అధ్యక్షులు ఫకీరా నాయక్ సర్పంచ్ పుండలిక్ నాయక్ తండా నాయక్ కోర్ర సర్దార్ బలరాం గూగుల్లో బిక్య పకీర కేతావత్ పవన్ బంజారా యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన మార్లపెల్లి గ్రామ పరిశుద్ధం



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ - జులై 26 :-** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని మార్లపెల్లి గ్రామంలో లక్షలు ఖర్చు వెచ్చించి కొన్న స్ప్రే మిషన్ ముళ్లపోదల్లో నిరూపయోగంగా పడేసారు.
వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా పనులు చేపట్టాలి లేదా స్ప్రే మెషిన్ తో గ్రామంలో ఎలాంటి వ్యాధులు సోకాకుండా పిచికారీ చెయ్యాలి.... కానీ ఇక్కడ వీటికి విరుద్ధంగా పిచికారి చేసే మిషన్ ను ఇలా ముళ్లపోదల్లో నిర్లక్ష్యం గా పడేసారు. అలా అయితే గ్రామంలో సీజనల్ వ్యాధులు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని గ్రామస్తులు అంటున్నారు..గ్రామ పాలన అధికారి,సిబ్బంది నిర్లక్ష్యంగా ఆ మిషను ముళ్ళ పొదల్లో వదిలేశారు.. ఇలా అయితే వర్షాకాలం మొదలై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు దోమల మందు స్ప్రే చేయలేదు. అని గ్రామస్తులు వాపోతున్నారు. ఇంకా ఎప్పుడు చేస్తారు వ్యాధులు ప్రభాలిన తర్వాతనా అని గ్రామ ప్రజలు ఆగ్రహానికి గురవుతున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకొని శ్రీ మిషను మరమ్మత్తులు చేయించి గ్రామంలో పిచికారి చేయించాలని కోరుతున్నారు..

## రోడ్డు మొత్తం బురదమయం



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 26 (తెలంగాణ పత్రిక) :**మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామ శివారులో ఉన్న ఇందూరు పోచమ్మ దేవాలయానికి వెళ్లే రోడ్డు మొత్తం బురదమయంగా మారింది. దీంతో ప్రజలు, భక్తులు ఈ దారి గుండా వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇందూరు పోచమ్మ దేవాలయానికి ప్రతి గురువారం, ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. అలాగే రైతులు పొలాలకు ఈ దారి గుండానే వెళ్తుంటారు. 4 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పోచమ్మ దేవాలయం రోడ్డు మొత్తం బురదమయంగా మారడంతో భక్తు లు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న వర్షం కురిసిన రోడ్డు మొత్తం బురదగా మారు తుంది. కాలి నడకన వెళ్లడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది . బైకులు,కార్లు వెళ్ల లేని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు వేయాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

## ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో నూతనంగా సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి



**ఇల్లంతకుంట జూలై 26 తెలంగాణ పత్రిక :**ఇల్లంతకుంట బస్టాండు ఆవరణలో నూతనముగా సులభ్ కాంప్లెక్స్ భవనాన్ని నిర్మించాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలో మరు గుదొడ్లు లేక మహిళలు, , ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సులభ్ కాంప్లెక్స్ భవనానికి నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

## పేరుకే పెద్ద కార్పొరేషన్ ఇక్కడ కనీస అవసరాలు శూన్యం

- అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రోడ్డుపైన మొక్కలు నాటి నిరసన తెలియజేసిన బీజేపీ నాయకులు





**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** ప్రజల కనీస మౌలిక వసతుల కల్పనలో విఫలమైన నిజాంపేట మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నిజాంపేటలోని అంబేద్కర్ స్టాచ్ వద్దగల రోడ్డుపైన గుంతలలో మొక్కలు నాటి నిరసన తెలియజేసిన బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట లో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగడంలేదని, నిజాంపేటలోని వైకుంఠధామం నుండి అసలే ఇరుకైన రోడ్డు అందులో రోడ్లమీదనే వ్యాపారం చేస్తున్న వాళ్లే కాకుండా హెచ్ డీ ఎఫ్ సి బ్యాంకు ముందు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్ల మరమ్మత్తు చేయకపోవడం ద్వారా తరచు వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతూ హాస్పిటల్ పాలవుతున్నారని అన్నారు. గుంతల రోడ్ల వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని అనేకమార్లు అధికారులకు వినతిపత్రం సమర్పించినప్పటికీ అధికారులలో చలనం లేకపోవడం ద్వారా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. భారీ మెజార్టీతో గెలుపొందానని చెప్పుకుంటున్న ప్రస్తుత ఎమ్మెల్యే ఎలక్షన్స్ సమయంలో నిజాంపేట ఎక్స్ రోడ్ నుండి బాచుపల్లి వరకు రేడియల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కాడని, ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రేడియల్ రోడ్డు నిర్మాణం సాధ్య సాధ్యాలను పరిశీలించి రేడియల్ రోడ్ పైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కనీసం ఫ్లైఓవర్ నిర్మాణమైన వెంటనే చేపట్టి ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రాపర్టీ టాక్స్ వస్తువుల పైన చూపిస్తున్న శ్రద్ధ రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ నిర్మాణాలు, దోమల సమస్య పైన కార్పొరేషన్ అధికారులు చూపెట్టడం లేదన్నారు. వందల కోట్ల రూపాయలు వసూలు అవుతున్న ప్రాపర్టీ టాక్స్ డబ్బులు ఏమవుతాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అంటేనే కబ్జాల కార్పొరేషన్, అవినీతికి అడ్డాగా మారిందని ఇక్కడ ఉన్న అధికారులు ప్రజా సంక్షేమ కోసం కాకుండా కమిషన్ల కోసం పనిచేస్తున్నారని ఇప్పటికైనా ముఖ్యమంత్రి దీనిని గుర్తించి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కి ఒక ఐఏఎస్ ఆఫీసర్ కమిషనర్ గా నియమించాలని రాబోయే 10 రోజులలో రోడ్లను వెంటనే రిపేరు చేయనట్లయితే ప్రజల సహకారంతో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రోడ్డును మరమ్మతు చేయడమే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ను ముట్టడిస్తామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మేల్కొని పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా మౌలిక వసతుల కల్పన పైన దృష్టి పెట్టాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మూర్తి రాష్ట్రా అధికార ప్రతినిధి దాసి నాగరాజు బాచుపల్లి ప్రగతి నగర్ అధ్యక్షులు ప్రసాద్ రాజు నరేంద్ర చౌదరి, వెంకటేష్ ముదిరాజ్, సెక్రెటరీ కౌశిక్ నాయుడు, సతీష్ కృష్ణ, పాండు, విష్ణు దత్తు, కుంకి రాము ,సురేష్, రాజేష్ ముదిరాజ్ ,భూపాల్, ఈశ్వరరావు, వేణు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రియల్ హీరోస్ కార్గిల్ వీర జవానులు

- ఆపరేషన్ విజయ నుంచి సిందూర్ దాకా దేశం గర్వించే విధంగా రక్షణ చర్యలు
- నిజామాబాద్ బీజేపీ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా





**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :**కార్గిల్ విజయ దివస్ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలోని కార్గిల్ స్మారక స్తూపాన్ని సందర్శించి, కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్లు మన దేశ గౌరవాన్ని అమరంగా నిలిపారని, వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోలేమన్నారు. దేశ యువతలో దేశభక్తి, సమర్పణ భావన పెంచడానికి కార్గిల్ విజయ దివస్ ఒక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలుస్తుందని అభిప్రాయ పడ్డారు.. భారత భూభాగం నుండి కాశ్మీర్ ను వేరు చేయాలని ఉద్దేశంతో ఉగ్రవాద దేశమైన పాకిస్తాన్ కార్గిల్ జిల్లా పర్వతాల ఆక్రమణను ఆపరేషన్ విజయ పేరుమీద భారత సైన్యం తిప్పికొట్టిన విజయానికి , మన సైనికులు చూపిన వీరత్వానికి గుర్తుగా మనం కార్గిల్ విజయ దివస్ ను జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.. పార్టీలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి.. మాకు మా దేశ భద్రతే ముఖ్యం అని భావించి ఆనాడు అటల్ బిహారీ వాజ్ పెయి తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ ఉగ్రవాద దేశానికి ఒక హెచ్చరికగా మారిందన్నారు.. ఆనాడు జరిగిన భీకర యుద్ధంలో 527 మంది వీరుల ప్రాణత్యాగం వృధా పోలేదని వారి యొక్క తెగువను ఆదర్శంగా తీసుకోని మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రదేశానికే కాకుండా భారత్ వైపు చూడాలన్న శత్రు దేశాలన్నిటికీ ఒక హెచ్చరికగా మారిందని పేర్కొన్నారు.. 2014 నుండి బిజెపి అధికారంలోకి వచ్చాక 370 ఆర్టికల్ రద్దు చేసి, బాంబు పేలుళ్లతో దద్దరిల్లే భూభాగాన్ని సుందర కాశ్మీరుగా తీర్చిదిద్ది పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో ఓర్వలేని పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో అమాయక ప్రజల పైన దాడి చేయడాన్ని ఖండించారు.. ప్రధాని మోదీ సారధ్యంలో ఆపరేషన్ సింధూర్ పేరు మీద ఇద్దరే మహిళలతో పాకిస్థాన్ ఉగ్రదేశానికి చమటలు పట్టించి ఉగ్ర స్థావరాలను కూల్చివేసిన ఘనత మన భారత సైన్యం, మోదీ గారికి దక్కుతుందని గర్వంగా చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు ఆనాడు కార్గిల్ యుద్ధంలో మన సైనికుల త్యాగాలు మరువలేదు. ఆక్రమిత పాకిస్తాన్ ఎల్ వో సీ ని భారత్ స్వాధీనం చేసుకోవడమే మన లక్ష్యం అన్నారు.. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మన రియల్ హీరోస్ అయిన భారత సైనికులను తలుచుకుంటూ వారికీ ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లోబీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి

- ప్రజలు జాగ్రత్తగా ఉండాలి




**మేడిపల్లి,భీమారం జులై26(తెలంగాణ పత్రిక):**జగిత్యాల జిల్లా మేడిపల్లి,భీమారం మండలాల ప్రజలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని,అవసరం అయితే తప్ప బయటకు రావద్దని, రైతులు పొలాల దగ్గరకి వెళ్ళినప్పుడు కరెంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి,భారీ వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంభాలు,వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు .భారీ వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు,చెరువులు వద్ద వరద ప్రవాహం అధికంగా ఉన్న చోట వద్దకి ఎవరు వెళ్లవద్దన్నారు.వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున,పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు.పిల్లలు,యువకులు చెరువులు,కాలువల దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి,ఈత కొట్ట డానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారిం చాలన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదు,వర్షం సమయంలో చెట్ల కింద ఉండటం వల్ల పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉంది అందువల్ల చెట్లకింద ఉండరాదు,చేపలు పట్టుటకు,పశువులను మేపడానికి బయటకి వెళ్ళేవారు, ముఖ్యంగా గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించడానికి పోలీసు అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉంటారని సూచించారు.

## సార్ వారికి కోపం వస్తే గూడు చెదిరినట్లే

- దొరగారికి నచ్చితే ఇందిరమ్మ ఇల్లు మంజూరే
- కన్నెర్ర చేస్తే చూస్తే చాలు సర్వనాశనమట
- కాంగ్రెస్ పార్టీ వలస వాదులకు బలవుతున్న పేదరికం
- మంజూరైన ఇళ్ళను తొలగించే ఘనత వారికే సాధ్యం
- పార్టీ నట్టింట్లో ముంచిందంటున్న బాధితులు
- ఇలాంటి పరిణామాలు పార్టీ నాశనానికే అంటూ సీనియర్లు ఆగ్రహం




**అశ్వారావుపేట జూలై 26 తెలంగాణ పత్రిక :**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు పేదలకు అందే సమయానికి ఏదో ఒక సమస్య వారికి దరిచారనియకుండా అడ్డుపడే పరిస్థితి కనిపిస్తుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం లోని పేదలకు అన్యాయం జరిగిందని పార్టీని బొంద పెట్టేందుకు కంకణం కట్టుకున్న ప్రజలకు ఇందరమ్మ రాజ్యంలోనూ కూడా అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. నియోజకవర్గంలోని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇల్లు కటిక నిరుపేదలకు మంజూరు కావడంతో వారి ఆనందాలు కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయని వాళ్ళ ముఖాన్ని చూసి చెప్పుకోవచ్చు. స్థానిక నాయకులు కు కోపాలు వస్తే చాలు నిరుపేదల గూడు సైతం చెదిరిపోయినట్లే! అనంతపని అవుతుంది. దొరగారికి నచ్చితే ఇందిరమ్మ ఇల్లు సైతం మంజూరు చేయిస్తారు. అదే సార్ వారు కన్నెర్ చేస్తే చాలు ఆ కుటుంబాల సైతం సర్వనాశనమేనట! వలసవాదులకు అమాయక ప్రజలు బలవుతున్నారన్నది నగ్నసత్యం. మంజూరైన ఇళ్లను సైతం వీరు తొలగించిన ఘనత వారిదే అన్నట్లుగా వ్యవహరించటం పై సీనియర్ నాయకులు సైతం పార్టీ నట్టింట్లో ముచ్చుతున్నారని మండిపడే సందర్భం లేకపోలేదు. ఎలాంటి పరిణామాలు నాశనానికే అంటూ బాధితులు ఆగ్రహిస్తున్న సందర్భాలు లేకపోలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం లోని పల్లెల వారిగా ప్రభుత్వం గ్రామ సభల నిర్వహించి అటువంటి వాటిలో కటిక నిరుపేదలకు ఇల్లు మంజూరయ్యాయని ప్రకటించడం కూడా జరిగింది. దాంతో అమాయక ప్రజల ఆనందానికి హద్దు అదుపు లేకుండా పోయింది. అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన నాయకులకు కృతజ్ఞతలు కూడా చెప్పటం వంటి కార్యక్రమాలు సరివేగంగానే కొనసాగాయి. పట్టణానికి చెందిన వలసవాదులు అటువంటి ఆనంద ఘడియలను వారికి మింగల్చకుండా చేసేందుకు కొత్త వ్యూహాలతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను సైతం తొలగించి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. దీనితో ఆగ్రహించిన బాధితులు ఇటువంటి నాయకుల వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తుందని దీనితో కొందరు వలసదారులు వారికి నచ్చితే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం నచ్చకపోతే వచ్చిన ఇల్లును సైతం రద్దు చేసే అధికారం కూడా వారిదే అన్నట్లుగా వ్యవహరించడం తీరుపై సర్వత్ర విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. పట్టణంలోని ఓ కథానాయకుడు అండతో ఇటువంటి ఘనకార్యాలు నిర్వహించడం జరుగుతుందని మండలం లో భారీ స్థాయిలో ప్రచా రాలు కొనసాగుతు న్నాయి నిజానికి పేదోడు సొంతింటి కల నెరవే రుస్తుందని ఆశపడిన కటిక నిరుపేదలకు నిరాశ మిగులుస్తుందని ఇందరమరాజ్యంలో ఎలాంటి ద్రోహులు ఉండటం వల్ల పార్టీకి చెడ్డపేరు సైతం వచ్చే పరిస్థితి దాపురిస్తుందని భారీ స్థాయిలో విమర్శలు లేకపోలేదు ఏది ఏమైనా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందాలంటే మధ్య వర్తుల్లా కార్యకర్తలు పనిచేయాలి తప్ప ఒకరు నచ్చుటం మరొకరు నచ్చకపోవడం వంటి సాకులను తీసుకొని పనిచేయుటం అశ్వారావుపేట పట్టణ ప్రజలు చేసుకున్న దురదృష్టం అని ఇటువంటి వారిని వెంటనే పార్టీ నుంచి తొలగించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సైతం కోరుకుంటున్నారు.



# శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి

- లక్ష్యసాధనక ప్రణాళిక ముఖ్యం
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 26:** జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. చదువుతోపాటు క్రీడలు,స్విమ్మింగ్ రన్నింగ్ వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.శనివారం కలెక్టర్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నల్గొండ జిల్లా ,నార్కెట్పల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించారు.ముందుగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, విద్య, భోజనం తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. చదువుతోపాటు, విద్యార్థులకు క్రీడలు అవసరమని, అంతేకాక రన్నింగ్ స్విమ్మింగ్ అన్నింటిలో ప్రవేశం ఉండాలని, అప్పుడే సంపూర్ణ మూర్తి మత్వాన్ని సాధిస్తారని చెప్పారు. కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారని , అందువల్ల చదువు పైన దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, లక్ష్యసాధనకు ప్రణాళికతో పాటు, గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలని, కష్టపడి పని చేయడం, లక్ష్యసాధన పైనే దృష్టి సారించడం వంటివి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కావద్దని, ప్రత్యేకించి డ్రగ్స్, మద్యం, సిగరెట్ తదితర వాటి జోలికి వెళ్ళవద్దని అన్నారు. చెడు అలవాట్ల కారణంగా కేసు నమోదైతే దాన్నుంచి బయటపడడం కష్టమని, భవిష్యత్తులో ఏదైనా ఉద్యోగం సాధించినప్పుడు పోలీసు ద్వారా చేసే వెరిఫికేషన్ సమయంలో ఇవన్నీ అడ్డు వస్తాయని, అందువల్ల ఎట్టి పరిస్థితులలో చెడు వైపు వెళ్ళవద్దని అన్నారు. ఒకసారి చేసే చిన్న తప్పు జీవితాంతం వెండాడుతుందని, దానికి శిక్ష అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. బాగా చదువు కునేందుకు జిల్లా యంత్రాంగం తరుపున ఎలాంటి చేయూత కావాలన్నా అందిస్తామని తెలిపారు.నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# పాశికంటి మల్లేశం సేవలు మరువలేనివి

- సదాశివపేటలో పాశికంటి మల్లేశం సంస్మరణ సభ
- పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం
- పద్మశాలి సదాశివపేట సేవ సంఘం ఆధ్వర్యంలో




**సదాశివపేట, జూలై 26, (తెలంగాణ పత్రిక) :** పాశికంటి మల్లేశం సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. సదాశివపేట పద్మశాలి పట్టణ అధ్యక్షులు విశ్వనాథం సభ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మునిపల్లి విశ్వనాథ మాట్లాడుతూ పాశి కంటి మల్లేశం పద్మశాలి సంఘానికి అనేక సేవలు అందించారు. ఆయన ఆధ్వర్యంలో భవన నిర్మాణం కూడా జరిగింది. పద్మశాలిలు అన్ని రంగాలలో ముందుండాలని పోరాడే వ్యక్తి అన్నారు.
ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అధ్యక్షులు గుండు సత్యనారాయణ, రాష్ట్ర యువజన అధ్యక్షులు గండమల్లి రాజు, మునిపల్లి రామకృష్ణ, హరికృష్ణ, చిలవరి వెంకటేశం, సుప్పాల శ్రీనివాస్, విజయ్ కుమార్, సంజు కుమార్ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించిన

- ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి

కొప్పుల రమేష్ మాదిగ





**కొత్తగూడెం ఆర్ సి జూలై 26 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం పట్టణంలోని బాబు క్యాంప్ ఏరియాలో గల కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నూతన గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నుకోబడిన పసుపులేటి వీరబాబుని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల, ఆధ్వర్యంలో సభ అధ్యక్షులుగా కురిమెళ్ళ శంకర్, భూపతి శ్రీనివాసరావు, కొప్పుల రమేష్, ఆధ్వర్యంలో ఘనమైన సన్మానం జరిగినది, కొప్పుల రమేష్ మాదిగ,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో 10 సంవత్సరాల పాటు నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ కోసం కష్టపడిన బీసీ బిడ్డ అయిన పసుపులేటి వీరబాబుని పార్టీ గుర్తించి గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడం భద్రాద్రి జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ, సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి పసుపులేటి వీరబాబు ని మల్లెల రామనాథం, మల్లెల ఉషారాణి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు , పితాని సత్యనారాయణ, మునిల,తాంద్ర వెంకటేశ్వర్లు,కోదాడ శ్రీనివాస్, రాజేశ్వరి, కొప్పుల రమేష్,కత్తి బాలకృష్ణ ,జక్కుల పాల్గుణ, తదితర బహుజన బీసీ నాయకులు శాలువలు పూలమాల బోకెలతో పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించారు, అనంతరం పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీమతి రేణుక చౌదరి కు ఎప్పటికీ రుణపడి ఉంటానని నాకు ఇచ్చిన ఈ గ్రంథాలే చైర్మన్ పదవిని తూచా తప్పకుండా నిరుద్యోగులందరికీ ఉపయోగపడేలా సేవలు చేస్తానని ముఖ్యంగా బీసీలు చేస్తున్న పోరాటాల మూలంగా బీసీ బిడ్డనైన నాకు ఈ అవకాశం కలిగిందని ఎప్పటికీ మీ రుణం తీర్చుకోలేనిది మీ బీసీ పోరాటాల వల్లే పదవులు వస్తున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరబాబు అభిమానులు వందలాది మంది పాల్గొని విజయవంతం చేశారు,

# లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తులసి అర్చన





**పరకాల నియోజకవర్గం జులై 26 తెలంగాణ పత్రిక :** శ్రావణమాసం మొదటి శనివారం శుభ సందర్భంగా కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో స్వామివారికి బ్రహ్మాండముగా వేద మంత్రములతో ప్రత్యేకమైన తులసి అర్చన చేయడం జరిగిందిఈ యొక్క తులసి అర్చన కార్యక్రమంలో స్థానికులైనటువంటి జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొమ్మాల మాజీ ఉపసర్పంచ్. సాయిలి. ప్రభాకర్ లక్ష్మీ నరసింహ స్వామి భక్తుడు. అమర్ సింగ్ నాయక్ ఆలయ ప్రధాన అర్చకుడు తాండూరి రామాచార్యులు ఫణిందర్ విష్ణు దశ్రు తండా మాజీ సర్పంచ్ కేలత్. స్వామి భక్తులు మాడిశెట్టి శ్రీనివాస్ గాదం. మల్లయ్య భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు టేక్మాల్ పోలీసు స్టేషన్ ను సందర్శించిన

- మెదక్ జిల్లా ఎస్పి డి. వి. శ్రీనివాస రావు
- అంకిత భావంతో విధులు నిర్వహించాలి.
- సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి శుక్రవారం తెలియజేయాలన్నారు.
- విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు.
- విధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి రివర్డు, అవార్డులు అందజేస్తామ్మన్నారు.







**వెల్దుర్తిమండలం, జూన్,26 (తెలంగాణ పత్రిక):** పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసరాలను పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్ ను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.
అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలన్నారు.సిబ్బంది ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తిస్తూ.. ప్రతి రికార్డును ఆన్లైన్ నందు అప్డేట్ చేయాలని, వర్టికల్ వారిగా రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల యొక్క వివరాలను పొందుపరచాలన్నారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి ఆదేశించారు.స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 - 5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల గురించి, వివిధ స్కూల్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహించాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, అదేవిధంగా డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని, సూచించారు. స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి రికార్డులలో నమోదు చేసుకోవాలని సుచించారు.సిబ్బందికి డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా నైన ఎలాంటి సమస్య ఉన్న నేరుగా ప్రతి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయనికి వచ్చి కలవోచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి డి. ప్రసన్న కుమార్ , అల్లాదుర్గ్ సీఐ శ్రీమతి రేణుక,డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సూదన్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, టేక్మాల్ ఎసై రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల ఆడిట్ కు అందరూ సహకరించాలి



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 26 (తెలంగాణ పత్రిక) :** జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనుల ఆడిట్ కు అందరూ సహకరించాలని స్టేట్ రిసోర్స్ పర్సన్లు రవికుమార్, సాయిలు సూచించారు. ఆడిట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం జన్నారంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఆగస్టు 4వ తేదీ వరకు ఉపాధి హామీ పనులపై ఆడిట్ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ఉన్నారు.

# చట్టాలపై అవగాహనతో ఉజ్వల భవిష్యత్తు

- విద్యార్థులు నేరాల జోలికి వెళ్ళవద్దు
- మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్



**కోదాడ : జూలై 26 :** విద్యార్థులు న్యాయ సేవల పై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి, మెడికల్ బాలికల కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ముఖ్యంగా కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు వేసిన భవిష్యత్తులో జీవితం అంధకారంగా మారే అవకాశం లేకపోలేదు అన్నారు. చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఫోక్సో చట్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి , బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య,సీనియర్ న్యాయవాది గట్ల నర్సింహారావు, టి.సీతారామరాజు, చలం,దొడ్డ శ్రీధర్, జానీపాషా, కె.శరత్ కుమార్,ఆవుల మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ దుర్గాప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 26 (తెలంగాణ పత్రిక):** సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి డిమాండ్ చేశారు. పీఆర్టీయూ అక్కన్నపేట మండల అధ్యక్షుడు తిప్పర్తి నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి గుగులోతు మల్లేశం ఆధ్వర్యంలో శనివారం అక్కన్నపేట మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డీఏ లను విడుదల చేయడంతో పాటు పీఆర్సీ అమలు చేయాలని కోరారు. సీ పీ ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన ధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలకు హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల జీపీఎఫ్ పెండింగ్ బిల్లులు, మెడికల్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఉపాధ్యాయుల కుటుంబాలు ఆర్థికంగా వెనకబడుతున్నాయని వాపోయారు. వెంటనే హెల్త్ కార్డ్స్ మంజూరీ చేసి అన్ని రకాల రోగాలకు ఉచిత చికిత్స కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని కోరారు. వర్క్ అడ్జస్ట్మెంట్ లో లోపాలను సవరించి సంఖ్య ప్రకారం వర్క్ అడ్జస్ట్మెంట్ చేసి పాఠశాలలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ అక్కన్న పేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిప్పర్తి నాగేశ్వరరావు, గుగులోతు మల్లేశం, మాజీ మండల అధ్యక్షులు కిషన్ నాయక్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండి సర్దార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రేమిడి లింగారెడ్డి మండల అసోసియేట్ అధ్యక్షుడు పోగుల రమేశ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పెబ్బేరు పర్యటనను విజయవంతం చేయండి

- బీజీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పురుషోత్తం రెడ్డి



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 26:** పెబ్బేరు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆదివారం పెబ్బేరు పట్టణానికి రానున్నారని ఆయన పర్యటనను పెబ్బేరు ఉమ్మడి మండల ప్రజలు విజయవంతం చేయాలని బీజీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం పెబ్బేరులో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. గద్వాల జిల్లా పర్యటన ముగించుకొని ఆయన రంగాపూర్ మీదుగా పెబ్బేరు పట్టణానికి చేరుకోనున్నారని, రంగాపూర్ బైపాస్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయన్ను ఆహ్వానించి బైకు ర్యాలీతో పట్టణంలోకి తీసుకురావాలని చెప్పారు. పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ప్రసంగిస్తారని చెప్పారు. అనంతరం పెబ్బేరు నుంచి బైకు ర్యాలీగా వనపర్తికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రసంగించనున్నారని చెప్పారు. కనుక ఉమ్మడి మండల ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు హేమా రెడ్డి, క్రాంతి, శ్రీనివాస్ గౌడ్, రంగ గౌడ్, ఆంజనేయులు, రామకృష్ణ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# యువత పొగాకుకు దూరంగా ఉండాలి

- సేవ్ యూత్ స్టాప్ టొబాకో పేరుతో వినూత్న కార్యక్రమం
- అంతక పేట పాఠశాల విద్యార్థుల ర్యాలీ నినాదాలు




**అక్కన్నపేట మండలం జులై 26 తెలంగాణ పత్రిక :** అక్కన్నపేట మండలంలోని అంతక పేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్ మాట్లాడుతూ పొగాకు అంటే ఎండిన పొగాకు ఆకుల నుండి తయారయ్యే ఒక పదార్థం. ఇది ప్రధానంగా పొగ తాగడానికి ఉపయోగిస్తారు. సిగరెట్లు, చుట్టలు, బీడీలు మొదలైన వాటిలో ఉపయోగిస్తారు. పొగాకులో నికోటిన్ ఉంటుంది. ఇది ఒక వ్యసనకారక పదార్థం. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వల్ల సంవత్సరానికి 7 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. ధూమపానం వల్ల వచ్చే వ్యాధులు ప్రధానంగా క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, డయాబెటిస్ వంటివి వస్తాయి. ధూమపానం చేసేవారు ధూమపానం చేయని వారి కంటే పది సంవత్సరాల ముందే మరణం ఇస్తారు. పొగాకు వాడకం దంతాల సమస్యలు ,నోటిపూతలు, సంతాన ఉత్పత్తి సమస్యలు మరియు గర్భధారణ సమస్యలు ప్రార్థిస్తుంది. ఇలాంటి ప్రమాదాలను గమనించిన భూటాన్ దేశం 2010 సంవత్సరంలో దీనిని పూర్తిగా నిషేధించింది. పొగాకు వాడకం అనేక ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది కాబట్టి నో స్మోకింగ్ ఇన్ పబ్లిక్ పేసెస్. అయితే పొగాకును వినియోగించే దేశాలలో చైనా దేశం మొదటి స్థానంలో ఉంది. భారతదేశానికి పొగాకును పరిచయం చేసింది పోర్చుగీసు దేశస్థులు. ఇది ప్రధానంగా మొగల్ చక్రవర్తి అక్బర్ కాలం నుండి అనగా 17వ శతాబ్దం నుండి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చింది. కావున గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ ఈ కార్యక్రమం ద్వారా తెలియజేసేది ఏమిటంటే వన్ లైఫ్ వన్ ఛాన్స్ సే నోటు టొబాకో, సేవ్ యూత్ స్టాప్ టొబాకో, బి ప్రౌడ్ బి స్ట్రాంగ్ బి టొబాకో ఫ్రీ అనే నినాదాల ద్వారా విద్యార్థులతో ర్యాలీ రూపంలో గ్రామంలో ఉన్న ప్రజలందరికీ కూడా అవగాహన కల్పించే విధంగా నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించాము. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్, ఉపాధ్యాయ బృందం ప్రభాకర్, రమాదేవి, రాధిక పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## ఎన్.ఐ.ఎస్ పూర్తి చేసిన వ్యాయామఉపాధ్యాయుడు



**భీమారం జులై 26:తెలంగాణ పత్రిక** :జగిత్యాల జిల్లా భీమారం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పోరుమల్ల కి చెందిన పెసరి తిరుమలేశ్, ఆసియాలోనే అతి పెద్ద స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ స్పోర్ట్స్ మక్కా ఆఫ్ ఇండియాబి గా పిలిచే పాటియాలా (పంజాబ్) లోని నేతాజీ సుభాష్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ లో హ్యాండ్ బాల్ విభాగంలో ఎన్ ఐ యస్ కోర్సు పూర్తి చేశాడు..ఈ సందర్భంగా తిరుమలేశ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్, ఉపాధ్యాయులు,సాదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహేబా, ఎండి అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్టేరు రాణీ, నవ్యమరియు గ్రామ పెద్దలు అభినందించారు

## కార్యకర్తలకు అండగా ఉంటాం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి




**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూలై 26:** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో ఇండియన్ పెట్రోల్ బంకు పక్కన ఉన్న మినీ ఫంక్షన్ హాల్ లో బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మక్తల్ శాసనసభ్యులు చిట్యాల రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్కరికి కార్యకర్తలకు పార్టీ అండదండలు ఉంటాయని ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి పనిచేయాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తలనొప్పిగా మారిందని ప్రజలందరూ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుతున్నారని జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ

గ్రామాన అధికారం చేపడుతుందని ఆయన కార్యకర్తలకు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయ కులు రాజేందర్ సింగ్ రమేష్ ఎస్సే రాజు రవికుమార్ యాదవ్ నరసింహులు గౌడ్ చిన్న బాల రాజ్ అబ్రహాము జింక రవి నరేష్ రెడ్డి షంషీర్ ప్రేమ్ కుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వినతి పత్రం అందజేసిన

- ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల జడ్పిటిసి,ఎంపీటీసీల
- సమస్య,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోండి
- కోరిన షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థకు అధ్యక్షులు బొమ్మర శ్రీనివాస్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 26 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ నివాసంలో కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు స్థానిక జడ్పిటిసి,ఎంపీటీసీ రిజర్వేషన్ 2025 స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ లో అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ విన్నవించారు.వైరా నియోజకవర్గశాసనసభ్యులు రామదాసు నాయక్ కొత్తగూడెం నివాస గృహంలో శనివారం కలిశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాలకు రాజకీయపరమైన రిజర్వేషన్ ఎంపీటీసీ,జెడ్పిటిసిలు తొలగించి జనరల్ లో కలపడం వల్ల లక్షలాదిమంది ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా అన్యాయం,అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీనినిలబెట్టుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్యమంత్రి దృష్టికితీసుకపోతానని హామీ వచ్చినారు.ఈ సందర్భంగాషెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి నాయకులు సలిగంటి కొమరయ్య,కండే రాములు,ఎనగంటి శ్రీనివాస్,కన్నం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అక్కన్నపేట ఎస్సై చాతరాజు ప్రశాంత్



**అక్కన్నపేట మండలం జులై 26 తెలంగాణ పత్రిక** :అక్కన్నపేట మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అక్కన్నపేట ఎస్సై చాతరజు ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చెరువును వాగులు, వంకల దగ్గర పిల్లలు కాని పెద్దలు గాని వెళ్లొద్దని అలాగే గ్రామాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని రోడ్డు వెంబడి ఉన్న కల్వర్టు దగ్గర నీరు ప్రవహించేటప్పుడు బండ్లతో దాటే ప్రయత్నం చేయరాదని ఆయన ప్రజలకు సూచించారు

## ఏసీపీ మాధవి కుటుంబాన్ని పరామర్శించిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



**హుజురాబాద్ జూలై 26 (తెలంగాణ పత్రిక) :**హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పి జిధుల మహేష్ బాబు ఇటీవల గుండెపోటుతో మరణించగా కరీంనగర్ లోని వారి నివాసం కు వెళ్లి మాధవి కుటుంబాన్ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీం, ఎండి లాల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 27 ఆదివారం రోజు లైసెన్సుడు సర్వేర్ పరీక్ష జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి 26 జులై (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం** :సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తారా డిగ్రీ కళాశాలలో ఆదివారం 27 తారీఖు నాడు లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ మీ ప్రావిణ్య తెలిపారు. లైసెన్స్ చూడు సర్వేయర్ పరీక్ష ఉదయం, మధ్యాహ్నం జరగనుందని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, 9 మంది ఇన్విజిలేటర్స్ నియమించినట్లు తెలిపారు.

## కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలోనే ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 26** :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు గంభీరావుపేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ తెలిపారు స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశం లో ఆర్ అండ్ బి ఈ నరసింహ చారి, ఈ.ఈ.పి.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఈ ఈ ఇరిగేషన్ కిషోర్ ఎంపీడీవో రాజేందర్ తో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్



**కామారెడ్డి ,జులై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గ్రామం లో జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతారావు ఆదేశాల మేరకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నూతన రేషన్ కార్డులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దారస్ సాయిలు సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. నూతన రేషన్ కార్డులు అందుకున్న నిరుపేదలకు నెల నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం లభిస్తాయని, ఆ కుటుంబానికి రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుపేదల కోసమే పని చేస్తుందనా న్రు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారస్ సాయిలు సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ సలాబత్పూర్ హనుమాన్ మందిర్ చైర్మన్ రామ్ పటేల్ ముంగ్డే వార్ బస్వంత్ రావ్ పటేల్ సోమవార్ మహేష్ ముంగ్డే వార్ సంగ్రామ్ పటేల్ మాదా యప్ప స్వామి హనుమాన్లు స్వామి ములేవార్ అశోక్ వెంక టరావు పటేల్ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఉన్నత లక్ష్యంతో చదవండి ఆశయాలు నెరవేర్చుకోండి

- సర్కారు బడులను ప్రోత్సహించాలి
- ప్రధాని మోడీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ
- త్వరలో నర్సరీ నుండి ఆరవ తరగతి వరకు మోడీ కిట్స్ అందించేందుకు కసరత్తు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్







**హుస్నాబాద్ జూలై, 26 (తెలంగాణ పత్రిక)** :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మోడీ గిఫ్ట్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి హాజరై మాట్లాడుతూ ఈ సైకిల్ మోదీ గిఫ్ట్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు ఏదో ఒక మంచి పని చేయాలంటూ ప్రధాని మోడీ సూచన మేరకు వారి స్ఫూర్తితో ఈ సైకిల్ ను పంపిణీ చేస్తున్నానని నాకు పిల్లలకు సైకిలను పంపిణీ చేయాలనే ఆలోచన రావడానికి కారణాలు ఉన్నాయని తెలిపారు. నిర్మల్ జిల్లాలో ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఓ చెట్టు కింద కూలీలు కూర్చున్నారు వాళ్ళ దగ్గరకు పోతే రాజకీయ నాయకులు ఓట్ల కోసమే వస్తారు తప్ప ఆ తర్వాత రారు అని వారు నాతో అనడంతోనేను ఓట్ల కోసం రాలేదమ్మా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి వచ్చానని బదులిచ్చారు.ఆ కూలీలు అక్కడున్న పూరి గుడిసెను చూడండి అందులో ఒక ముసలావిడ పిచ్చోడు ఇద్దరు ఉన్నారు వాళ్ళు కష్టాల్లో ఉన్నారని ఆ కూలీలు నాకు తెలిపారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఆ ఇంట్లో ఉన్న పిల్లవాడి పేరు రాంచరణ్ వాస్తవానికి అతను పిచ్చోడు కాదు అతను స్కూల్ కి వెళ్లడానికి సైకిల్ లేదు ఫ్రెండ్స్ అంతా సైకిల్ స్కూల్ మీద పోతున్నారట సైకిల్ ఇస్తే స్కూలుకు పోతానన్నాడు వెంటనే అతనికి సైకిల్ ఇప్పించిన రెండు మూడేళ్లు స్కూలుకు వెళ్లిన రాంచరణ్ మళ్ళీ ఈ మధ్యనే పరిస్థితి బాగోలేదని స్కూల్ మానేశాడు అని తెలిసింది మొన్న అందుకే వెంటనే మా నాయకులను పిలిపించి వాళ్ళ సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని కోరిన వాస్తవానికి రామ్ చరణ్ కు సైకిల్ ఇచ్చిన తర్వాత కళ్ళలో ఆనందం చూసిన ఆ తర్వాత ప్రభుత్వా స్కూల్లో చదివే టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిల్ ఇవ్వాలని ఆలోచన నాకు వచ్చిందని మంత్రి తెలిపారు.ఉన్నత లక్ష్యంతో చదువుతే ఏదైనా సాధించవచ్చని అందుకే విద్యార్థులు కష్టపడి చదవాలని ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిపాదనతో ఆచరణ రూపం పెట్టి, బాలికలను ఎంకరేజ్ చేస్తే ఏ స్థాయికి వెళతారో ఇక్కడున్న సిద్దిపేట జిల్లాకు చెందిన కలెక్టర్, అదనపు కలెక్టర్, మరియు సిపి లే నిదర్శనం అని కేంద్రమంత్రి కొనియారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి మంచి ఆలోచన నడవడికను సమాజంలో పెడితే రేపు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటామని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, అధికారులు విద్యార్థిని విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో భాజపా నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ ని ఘనంగా సన్మానించిన

- యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు. కోదాడ శ్రీనివాస్ యాదవ్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 26 తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. బాబు క్యాంపు ఏరియాలో గల. కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నూతన గంధాలయ చైర్మన్ ని ఘనంగా సన్మానించిన. బీసీ నాయకుడు. యాదవ సంఘానికి వన్నెతెచ్చిన వ్యక్తి. బీసీలకు ఏ సమస్య వచ్చినా ముందుండి నడిచే నాయకుడు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి. తనకంటూ ముద్ర వేసుకొని. కొత్తగూడెం నియోజకవర్గంలో, తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న. ఏకైక నాయకుడు మన కోదాడ శీనన్న. ఈరోజు గ్రంథాలయ ,చైర్మన్ ని కలిసి. శుభాకాంక్షలు తెలియజేసి. శాలువాతో బొకేతో సత్కరించిన బీసీ నాయకుడు మన కోదాడ శీనన్న. యొక్క కార్యక్రమంలో. బీసీ నాయకుడు పుచ్చకాయల సాంబశివరావు. భూపతి శ్రీనివాస్. కురుమళ్ళ శంకర్. పొన్నం ఉపేందర్ నాయుడు, మల్లెల రామనాథం. మునీలా మేడం. పీతాని సత్యనారాయణ. బహుజన నాయకులు తాండ్ర వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం చేస్తున్న కార్యక్రమాలు అద్భుతం

- నియోజకవర్గ అభివృద్ధికి ఇద్దరం కలిసి పని చేస్తాం.
- హుస్నాబాద్ లో సైనిక్ స్కూలు, నవోదయ స్కూలు ఏర్పాటుకు కేంద్ర మంత్రిని కలిసాం
- ప్లాస్టిక్ రహిత సమాజానికి మంత్రి పొన్నం చేస్తున్న కార్యక్రమం అద్భుతం
- నియోజకవర్గ అభివృద్ధిపై పొన్నం ను ప్రశంసిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్



**హుస్నాబాద్, జులై 26 (తెలంగాణ పత్రిక)** :కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ తో కలిసి పనిచేసి హుస్నాబాద్ నియోజకవర్గంతో సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అందులో భాగంగా ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలో నవోదయ స్కూలు ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభం అయ్యేందుకు చర్యలు తీసుకోవడానికి అదేవిధంగా సైనిక్ స్కూలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోటి కేంద్ర మంత్రిని పొన్నం ప్రభాకర్ నేను కలిశామని దానికి కేంద్ర మంత్రి నుండి స్పందన సానుకూలంగా వచ్చిందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి పొన్నం కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పొన్నం చేస్తున్నటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉన్నాయని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్లాస్టిక్ ను నిర్మూలించడానికి స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి సమాజానికి తన వంతుగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని కోరారు అదే బాటలో మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ ల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు.

## అమరుల త్యాగాలు మరవలేనివి

- కార్గిల్ దీవస్ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- కేంద్రమంత్రికి ముందస్తుగా రాఖీలు కట్టిన విద్యార్థినిలు



**హుస్నాబాద్, జులై 26 (తెలంగాణ పత్రిక)** :ప్రతి సంవత్సరం జూలై 26న భారత ప్రభుత్వం కార్గిల్ దివస్ ను నిర్వహిస్తుందని ఆనాడు వాజపేయి ప్రభుత్వంలో కార్గిల్ యుద్ధంలో ఎంతో మంది వీర జవాన్లు అమరులయ్యారని వారి త్యాగాలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. వీర జవానుల సేవలు దేశానికి ఎంతో రుణపడి ఉంటాయని అన్నారు. ఆనాడు వాజపేయి ఈనాడు నరేంద్ర మోడీ ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించారని, పెహల్గామ్ దాడుల అనంతరం అన్ని పార్టీల ఎంపీల బృందం అన్ని దేశాలకు వెళ్లి పాకిస్తాన్ కుట్రలను ప్రపంచానికి బట్ట బయలు చేయాలని కోరారు. అనంతరం హుస్నాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలు ముందస్తుగా కేంద్రమంత్రి బండి సంజయ్ కి రాఖీలు కట్టారు. వారికి స్వీట్లు తినిపించి విద్యార్థులను మంత్రి అభినందించారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# ప్రజల ప్రాణాలతో చెలగాటమా

- హుస్నాబాద్ లో కాలం చెల్లిన పదార్థాలు,వస్తువులు అమ్మకాలు
- కాలం చెల్లిన పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు
- హుస్నాబాద్ రిలయన్స్ మార్ట్ లో మున్సిపల్ అధికారుల తనిఖీలు
- కాలం చెల్లిన తిను బండారాలు అమ్ముతున్నట్లు గుర్తింపు
- 30 వేల జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు





**హుస్నాబాద్, జులై 26 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో దుకాణాలలో కాలం చెల్లిన తిను బండారాలు, మరియు వస్తువులను అమ్ముతూ ప్రజల ప్రాణాలతో వ్యాపారస్తులు చెలగాటమాడుతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు స్థానిక రిలయన్స్ మార్ట్ లో తనిఖీలు నిర్వహించగా కొన్ని కాలం చెల్లిన తినుబండారాలు, వస్తువులు బయటపడ్డాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు మేనేజర్ సంపత్ రావు ఆధ్వర్యంలో రిలయన్స్ మార్ట్ లో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో కొన్ని వస్తువులు బండారాలు కాలం చెల్లినవిగా గుర్తించారు. ఇలా కాలం చెల్లిన వస్తువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వస్తువులపై తేదీలను చూసుకొని అమ్మాలని అన్నారు. ఈ తనిఖీల్లో కొన్ని వస్తువులు ఎక్స్పైరీ డేట్ దాటి విక్రయించబడుతున్నట్లు గుర్తించారు తినేందుకు అనువుకాని, ఆరోగ్యానికి హానికరమైన వస్తువులను అమ్మడంపై మున్సిపల్ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఇలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని లేకపోతే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రిలయన్స్ మార్ట్ లో కొనుగోలుదారుడు నన్నె శ్రీనివాస్ అనే వ్యక్తి పన్నీరు తీసుకుంటే ఫంగస్ వచ్చిన పన్నీరు అమ్మడంతో దానిని గుర్తించి రిలయన్స్ మార్ట్ కి 30 వేల జరిమానా విధించారు.ఈ తనిఖీల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఇంచార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాగులో చిక్కుకున్న విద్యార్థులు



**కామారెడ్డి ,జూలై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండిపోతున్నాయి. కొన్నిచోట్ల వాగులు పొంగి పొర్లుతున్నాయి పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు నీటి బురదలో చిక్కుకున్న సంఘటన కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ఆమడ్లబండ గ్రామ శివారులో జరిగింది పొర్లుతున్నాయి. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో 15 మంది విద్యార్థులు చిక్కుకున్న ఘటన సదాశివనగర్ మండలం అమర్లబండలో శనివారం చోటుచేసుకుంది.గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామంలో హైస్కూల్ లేకపోవడంతో విద్యార్థులు ప్రతిరోజూ ధర్మరావుపేట గ్రామానికి వెళ్తుంటారు. ఈ క్రమంలో గ్రామ శివారులో ఉన్న రాజగుండ వాగు దాటుకుని వెళ్లాల్సిన పరిస్థితి. ఉదయం వాగులో అంతగా నీళ్లు లేకపోవడంతో విద్యార్థులు స్కూల్?కు వెళ్లారు. వర్షాలు పడుతుండడంతో త్వరగానే స్కూల్?కు వెళ్లారు. కాగా.. అప్పటికే వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. విషయం తెలుసుకున్న సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, ఎస్సై పుష్పరాజ్ గ్రామానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో కేజ్ వీల్ సహాయంతో విద్యార్థులను ఒడ్డుకు చేర్చారు. మరికొంత మంది రైతులు సైతం వాగుకు అటువైపు చిక్కుకున్నట్టుగా తెలుస్తోంది. వారిని ట్రాక్టర్ల ద్వారా ఒడ్డుకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బురదలో ఇరుక్కుపోతున్న వాహనాలు.. ప్రయాణికుల ఇక్కట్లు
వర్షాలు కురిసిన సమయంలో రాజగుండ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ నెల 19న రాత్రి వ్యవసాయ పనులకు వెళ్లిన ఐదుగురు రైతులు వాగులో చిక్కుకోగా ట్రాక్టర్ల సహాయంతో గ్రామస్థులు ఒడ్డుకు చేర్చారు. సరిగ్గా వారం రోజులకు అదే వాగులో శనివారం 15 మంది విద్యార్థులు చిక్కుకున్నారు.
బ్రిడ్జి నిర్మిస్తేనే సమస్యకు పరిష్కారంప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఉంటుందని ఏర్పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలు చదువుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే

# టి రత్నం ప్రధమ వర్ధంతి సందర్భంగా సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం





**భద్రాచలం జులై 26(తెలంగాణ పత్రిక) :**ఆల్ పెన్షనర్స్ సభ్యులు స్వర్గీయ టి రత్నం ప్రథమ వర్ధంతి జ్ఞాపకార్థం సందర్భంగా సరోజినీ వృద్ధాశ్రమంలో 140 మంది వృద్ధులకు అనాధలకు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు చంద్రసుబ్బయ్య, టి శివప్రసాద్, విష్ణు, మొలకల సుబ్రహ్మణ్యం, బదరీనాథ్ మాదిరెడ్డి, రామ్మోహనరావు, బంధు నరసింహారావు, బై రు నరసింహారావు, సూరిశెట్టి కృష్ణ, నాలం సత్యనా రాయణ, మాదిరెడ్డి రామ్మోహనరావు, ఎం రామ్ బ్రహ్మాచారి, రామరాజు, వి రాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సరోజినీ వృద్ధాశ్రమంలో ఉన్న 140 మంది వృద్ధులకు పై తెలిపిన ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు సభ్యులు కార్యకర్తలు అందరి చేతుల మీదుగా వృద్ధులకు భోజనంతో కూడిన ప్లేట్లను అందించారు. అనంతరం జరిగిన టి రత్నం వర్ధంతి సమావేశంలో అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ టి రత్నం ఒక మంచి ఉపాధ్యాయుడుగా విద్యార్థులను ఎంతోమందిని పైకి తీసుకువచ్చిన వారుగా, వారు రిటైర్ అయిన తర్వాత ఆల్ పెన్షనర్ అసోసియేషన్ లో సభ్యులుగా చేరి పెన్షనర్లకు వారి సేవలను అందించారని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి మా సంతాప సానుభూతిని తెలియజ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సరోజినీ వృద్ధాశ్రమం నిర్వహించే సరోజమ్మ గూర్చి మాట్లాడుతూ వారు వృద్ధులకు చేసేటువంటి సేవలను కొనియాడారు.

# ఇసుక డంపులపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

- ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా
- ఇసుక నిలువ చేస్తే కఠిన చర్యలు



**హుస్నాబాద్, జులై 26 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో మామిడి లక్ష్మణ్ అక్కన పల్లి గ్రామ నివాసి అయిన అతను ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను డంపు చేసి అధిక ధరలకు విక్రయించేందుకు సిద్ధం చేస్తున్నాడన్న పక్కా సమాచారాన్ని ఆధారంగా చేసుకొని టాస్క్ ఫోర్స్ పోలీసులు కోహెడ పోలీసుల సహకారంతో శనివారం ఉదయం దాడులు నిర్వహించారు. అనంతరం విచారణ చేపట్టారు ఈ సమాచారాన్ని అందుకున్న సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి 70 టన్నుల అక్రమ ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కో హేడ ఎస్సై అభిలాష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక కానీ మట్టి మొరము లాంటివి అనుమతులు లేకుండా రవాణా చేసిన నిల్వ ఉంచిన కఠిన చర్యలు తీసుకుంటామని మరియు సంఘ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్న పేకాట, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారాన్ని ఇవ్వాలంటే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నంబర్లు, 8712667445, 87266 7446 8712667447 లకు సమాచారం అందించిన వారి వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు స్పష్టం చేశారు.

# సంక్షేమ పథకాల అమలకు జిల్లాకు ప్రత్యేక అధికారి నియామకం



**కామారెడ్డి ,జూలై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంవివిధ కార్యక్రమాల ప్రగతి వివిధ పథకాల అమలు గురించి ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగింది కామారెడ్డి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రాజీవ్ హనుమంతు ఈరోజు జిల్లా పర్యటనలో భాగంగా బిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి వైద్యులు వైద్య సిబ్బంది పనితీరు గురించి రాజీవ్ హనుమంతు సమీక్షించారు ఆసుపత్రిలో ఉన్న వివిధ విభాగాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు ఆసుపత్రిలో గల ఇన్ పేషెంట్ వార్డు ఫార్మసీ గది ప్రసూతి గది లాబరేటరీ విభాగాన్ని తనిఖీ చేశారు ఎన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు ఏ విధంగా చేస్తున్నారు అలాగే ల్యాబ్ ద్వారా అందుతున్న పరీక్షల సేవల గురించి ఆరా తీశారు ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వివిధ రకాల సేవలు అనగా ఔట్ పేషెంట్ సేవలు గర్భిణీ పరీక్షలు చిన్న పిల్లల వ్యాధినిర్వక టీకాల వివరాలు మరియు కుక్కకాటుకు సంబంధించినటువంటి రాబిస్ వ్యాక్సిన్ వివరాలు మరియు అవసరమైన మందుల యొక్క నిలువ వివరాలు వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు, వరదలు, వాతావరణంలో సంభవించే మార్పుల ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అప్రమత్తంగా ఉండాలని మరియు ఇట్టి సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం తగిన చర్యలు మందు జాగ్రత్త చర్యలు చేపడుతూ కావలసిన అత్యవసర మందుల యొక్క నిలువలు తగినంత అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.
బిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి మరియు వసతుల గురించి తెలుసుకున్న ప్రత్యేక అధికారి రాజీవ్ హనుమంతు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘం సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ గారిని జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ మరియు ముందు జాగ్రత్త చర్యల గురించి అప్రమత్త చర్యలు మరియు జిల్లాలో తీసుకున్న ముందస్తు చర్యలు మరియు సంసిద్ధత గురించి చేపట్టిన కార్యాచరణ గురించి అడిగి తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.
అధికారి రాజీవ్ హనుమంతు ప్రత్యేకంగా జిల్లాలో గల యూరియా సరఫరా మరియు తగినంత యూరియా నిలువ గురించి సమీక్షించారు యూరియా నిలువ మరియు సరఫరా విషయంలో గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరంలో కొంత తేడా ఉండడాన్ని గమనించిన ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారిని వివరణ అడిగినారు

- జిల్లాలోని ప్రతి మండలాలలో యూరియా కొరత లేకుండా సరఫరాలో జాప్యం జరగకుండా రైతులకు తగిన సమయంలో తగినంత యూరియా సరఫరా అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు.
- పంచాయతీరాజ్ శాఖ రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖ మరియు ఇతర అధికారులను సిబ్బందిని అధిక వర్షపాతం వరద ల ద్వారా సంభవించే సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.
- ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో పాటు అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభు కిరణ్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డివిజనల్ పంచాయతీ అధికారి బిక్నూర్ తాసిల్దార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## నేడు అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం పర్యటన



**అక్కన్నపేట మండలం జులై 26 తెలంగాణ పత్రిక :**హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలో నేడు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృతంగా పర్యటించనున్నారు మధ్యాహ్నం అక్కన్నపేట మండలంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటుతారు అనంతరం అక్కన్నపేట రైతు వేదికలో జరిగే కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారు. అనంతరం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**అందోల్ జులై 26 తెలంగాణ పత్రిక :**అందోల్ నియోజకవర్గం మండల కేంద్రంతో పాటు వివిధ మండలాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చెరువును వాగులు, వంకల దగ్గర పిల్లలు కాని పెద్దలు గాని వెళ్లొద్దని అలాగే గ్రామాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని రోడ్డు వెంబడి ఉన్న కల్వర్టు దగ్గర నీరు ప్రవహించేటప్పుడు బండ్లతో దాటే ప్రయత్నం చేయరాదని ఆయన ప్రజలకు సూచించారు

## కామారెడ్డి మాజీ ఎంపీపీ మృతి పార్టీకి తీరని లోటు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**కామారెడ్డి, జూలై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి మండల తాజా మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిప్పిరి ఆంజనేయులు మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. పిప్పిరి ఆంజనేయులు మృతదేహానికి శనివారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబోద్దీన్, పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ఎంపీపీ పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచే సమయంలో గంప గోవర్ధన్ భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. సహచర మిత్రుడిని కోల్పోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

## డిఎస్పీగా పదోన్నతి పొందిన దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ బి.అశోక్, ను అభినందించిన

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం ఆర్ సి జులై 26 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి నందులకు గాను దుమ్ముగూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్ కి డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ని ఎస్పీ కార్యాలయంలో ఈ రోజు ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ ని ఎస్పీ, ప్రత్యేకంగా అభినందించారు.

## పత్తి పంటను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి



**దుబ్బాక, జూలై26(తెలంగాణ పత్రిక):**తొగుట మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఓ రైతు వేసిన పత్తి పంటను శనివారం మండల వ్యవసాయ అధికారి మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పంటను కాపాడుకోవడానికి పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. పత్తి, మొక్కజొన్న పంటలలో అధికంగా ఉన్న నీరు బయటకు పోయేలా చిన్న కాలువలు ఏర్పరచుకోవాలని, పత్తి పంటలో వేరు ప్రాంతంలో నల్లగా మారినట్లయితే వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత 3 గ్రాముల కాపర్, ఆక్సి క్లోరైడ్ మందులు వేరు మొదల్లో పిచికారి చేయాలన్నారు. పంటలకు అధిక బలం చేకూరడానికి ఎకరానికి 25 కేజీల యూరియా లేదా నానో యూరియా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగార్జున్, రైతు చెప్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు పొందడం బిసిల హక్కు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 26 :**జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మీడియా సమావేశం.42 శాతం రిజర్వేషన్లు పొందడం బీసీల హక్కు. శాసనసభ,శాసన మండలి లో బీసీ రిజర్వేషన్ల పై బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు సుముఖత వ్యక్తం చేసాయి.గవర్నర్ బీసీ రిజర్వేషన్లపై కేంద్ర హోమ్ శాఖ కు నివేదించాల్సిన అవసరం లేదు. గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకు రాజముద్ర వేయాలి.కేంద్రం 9 వ షెడ్యులు లో బీసీ లకు కల్పించాల్సిన 42 శాతం రిజర్వేషన్ల ను చేర్చడానికి నాన్చివేత దోరణి అవలంబిస్తుంది.బిజెపి నాన్చివేత ధోరణితో బిసిలకు అన్యాయం.గవర్నర్ కేంద్రానికి ఏజెంట్ కాదు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేయడం అయిన బాధ్యత.అసెంబ్లీ, శాసనమండలిలో అనుకూలంగా వ్యవహరించిన బిజెపి నాయకులు కేంద్రంలో తమ బాధ్యత ను నిర్వర్తించడం లేదు.విజ్ఞులైన కిషన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ పై అడ్డుపడుతున్నారు.బీసీ రిజర్వేషన్ హిందూ,ముస్లింల కు సంబంధించిన విషయం కాదు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక



కరీంనగర్ జూలై 26 (తెలంగాణ పత్రిక) : కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ కు చెందిన గౌతంరెడ్డి , ప్రభాత్, విష్ణువర్ధన్ , రమ్య, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబర్చారు. ఈ నెల 24 నుండి 28 వరకు చెండీగడ్ లో జరగబోయే 72 జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు . జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయిన వారిని అధ్యక్షులు సారయ్య సెక్రటరీ తిరుపతి గౌడ్ మరియు జాయింట్ సెక్రటరీ అంజయ్య సీనియర్ క్రీడాకారులు రాజ్ కుమార్ అభినందిచారు.

## టిడబ్ల్యూజేఏ మానుకోట జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ



మహబూబాద్ జులై 26 (తెలంగాణ పత్రిక) :గిరిజన జర్నలిస్ట్ లు ఐక్యత అభినంద నియం డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్, డిఎం హెచ్ఓ రవి రాథోడ్, సివిల్ సప్లై డిఎం కృష్ణ వేణి మహబూబాబాద్ :- ఆగస్టు 08న మహబూబాబాద్ పట్టణ కేంద్రం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) జిల్లా ద్వితీయ మహాసభ నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ లో డీపీఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, సివిల్ సప్లై డిఎం కృష్ణ వేణి లు మహాసభ ల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం సమాజం పట్ల మరింత విశ్వాసం పెంచాలని అన్నారు.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తేజవత్ రవి నాయక్, మహాసభ ఆహ్వాన సంఘం కన్వీనర్ బానోత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు , గుగులోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ నరసింహ నాయక్, జిల్లా నాయకులు మహేందర్ నాయక్, భూక్య మోహన్,తేజవత్ శ్రీనివాస్ నాయక్,బోడ శ్రీనివాస్ నాయక్, బోడ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి రెడ్డి సత్రంలో షెడ్ యొక్క నిర్మాణం కోసం దాతల వితరణ



మఠంపల్లి, జూలై 26( తెలంగాణ పత్రిక) :మఠంపల్లి మండల పరిధిలో ని లక్కవరం గ్రామానికి చెందిన కొనగంటి వీరా రెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని కమలమ్మ, కుమారుడు గోపిరెడ్డి ధర్మపత్ని స్వప్న కుమారుడు వీరారెడ్డి 50వేల 116 రూపాయలు విరాళంగా రెడ్డి సత్రం అధ్యక్షులు స్వాముల వెంకటేశ్వర రెడ్డి కి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సత్రం అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్క రెడ్డి సోద రుడు పాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సత్రం వర్కింగ్ ప్రెసిడెంట్ సౌ దా రెడ్డి, కోశాధికారి జి కృష్ణారెడ్డి,ప్రసాద్ రెడ్డి, చిన్నపరెడ్డి,పెద్దలు ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ సదస్సులో పాల్గొనటానికి ఢిల్లీ చేరుకున్న వంటిపులి



మఠంపల్లి, జూలై26(తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్రం లో ప్రతిష్టమకంగా మొదలుపెట్టిన కులగణన బీసీ లకు 42%రిజర్వేషన్ అమలు లాంటి హామీలతో సామజిక న్యాయం బీసీ లకు రావాలని రాహులు గాంధీ కోరిక లో భాగంగా ఆదివారం దేశ రాజధాని ఢిల్లీ లో ఓబీసీ దేశవ్యాప్త సదస్సు కు హాజరు కావాలని బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవ్వానం మేరకు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట మఠంపల్లి మండలం యాత్తవాకిళ్ల గ్రామానికి చెందిన వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులుమఠంపల్లి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటి పులి శ్రీనివాసు, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు భోంత వెంకటయ్య, సూర్యాపేట పేట డీసీసీ అధ్యక్షులు చెవుటి వెంకన్న యాదవ్ తదితరులు ఢిల్లీ బయలు దేరి వెళ్లారు.

## నర్సింగ్ కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 26 :జగిత్యాల జిల్లా కేంద్రంలో నర్సింగ్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.నర్సింగ్ కళాశాల డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, క్లాస్ రూమ్, పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని,భోజనం నాణ్యతను విద్యార్థులను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మెడికల్ నర్సింగ్ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెన్నులు నోట్ బుక్స్ పంపిణీ



గంగాధర జులై 26 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు ఆ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో నోటు బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పాత కిరణ్ కుమార్, వుమ్మెంతుల శ్రీనివాస్ రెడ్డి, మావురం ప్రవీణ్ రెడ్డి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య ప్రకాష్, కంకణాల మల్లారెడ్డి, బొడ్డు మల్లేశం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

■ ఈత మొక్కలు ఎక్సైజ్ ఎస్సై కిరణ్




చిన్నకోడూరు/సిద్ధిపేట, జులై 26 (తెలంగాణ పత్రిక): ప్రతి వ్యక్తి మొక్కల ను నాటి సంరక్షించి, పర్యావరణాన్ని కాపాడాలని ఎక్సైజ్ శాఖ ఎస్సై కిరణ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మాచాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో పుట్టిన, పెళ్లి, ఉద్యోగ విరమణ సమయంలో ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలన్నారు. నేటి తరాలకు మనము అందించే గొప్ప వరమన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి బాలరాజు, ఉపాధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం, కార్యదర్శి కంకటి కిష్టయ్య మల్లేశం వెంకట్ గౌడు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అసైన్డ్ పోడు భూముల గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలి సిపిఎం.డిమాండ్



కామారెడ్డి ,జిల్లా 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలంలోని కాటేపల్లి తాండ గిరిజనులు దాదాపు 30 40 సంవత్సరాల నుండి అసైన్డ్ పోడు భూమిలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వడం జరిగింది.అప్పటినుండి ఈ భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూ వేరే ఇతర పనులు ఏమీ లేకుండా ఈ భూమినే జీవన ఆధారంగా గిరిజనులందరూ కలిసి భూముల్లోని రాళ్లు. రప్పలు,ముళ్ళ పొదలు. తొలగించుకుంటూ ఈ భూమిని వ్యవసాయానికి సాగుకు అనుకూలంగా చదును చేసుకుని పంటలు పండించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వీరికి తెలంగాణ ఏర్పాటైన తర్వాత ఈ అసైన్డ్ పట్టాలు గత కెసిఆర్ ప్రభుత్వం ధరణి పేరుతో రద్దు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి రద్దుచేసి ప్రతి అసైన్డ్ పట్టేదారులకు భూమి హక్కు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకుండా గిరిజన భూములు ఫారెస్ట్ అధికారులతో దౌర్జన్యం చెయ్యడం,అప్పు చేసి పెట్టుబడి పెట్టి పంట సాగు చేసుకుంటున్న గిరిజనులపై దాడి చేసి పంటలను ట్రాక్టర్లతో, జెసిబి లతో గిరిజనులకు భయభ్రాంతులకు గురిచేసి పంటలను దౌర్జన్యంగా దున్ని వేసి గిరిజనుల భూములను ఆక్రమించడం సరైంది కాదని సిపిఎం. జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గోండ తీవ్రంగా మండిపడ్డారు.గిరిజనుల జోలికి గిరిజనుల పంటల జోలికి ఫారెస్ట్ అధికారులు వచ్చినచో నియోజక , జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని, అసైన్డ్ పోడు రైతులు మరి ముఖ్యంగా జుక్కల్ నియోజకవర్గంలో గిరిజనులు, దళితులు,వెనుకబడిన, తరగతులవారు ఈ అసైన్డ్ పోడు భూములలో దాదాపు మహారాష్ట్ర నాందేడ్ జిల్లాలో ఉన్నప్పటినుండి ఈ భూమిని నమ్ముకున్న వారు చాలామంది ఉన్నారు. వీరిని ఇప్పుడు భూమి హక్కునుండి తొలగిస్తామంటే సాధ్యం కాని పని అని పోడు రైతులకు సిపిఎం పార్టీ పూర్తిగా మద్దతు గా ఉంటదని పోడు రైతులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని రైతులు ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## రోబోటిక్స్ వైద్య చికిత్స ద్వారా ఖచ్చితమైన రోగనిర్ధారణ చికిత్స

■ జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన హాస్పిటల్స్ ఏర్పడి ప్రజలకు అందుబాటుదరలో మెరుగైన చికిత్స అందించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అనంతరం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి కొంపల్లి జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటుచేసిన జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుభవం గల డాక్టర్ల బృందంచే ఏర్పాటుచేసిన జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, విస్తరిస్తున్న నగరానికి శివారు ప్రాంతాలలోని ప్రజలకు రోబోటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో చికిత్సను అందించేందుకు ఏర్పాటైన జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించి మంచి పేరును గడించాలన్నారు.
ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు చింతల దేవేందర్ యాదవ్, నాయకులు లక్ష్మణ్ గౌడ్, ఎండీ.ఖాదర్ ఎర్రోళ్ల లక్ష్మణ్, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కౌసర్ మరియు డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెగడపల్లి మండలం (తెలంగాణ పత్రిక) జూలై 26 :జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అదే విధంగా మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, పెగడపల్లి మండల తహసిల్దార్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి విద్యార్థి అవగాహన సదస్సుకు



■ హాజరైన నర్సంపేట బి ఆర్ ఎస్వీ నాయకులు



నర్సంపేట జులై 26 తెలంగాణ పత్రిక :బిఆర్ఎస్ సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు..బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర ఆధ్వర్యంలో..శనివారం రోజు ఉప్పల్ మల్లాపూర్ వేదికగా జరుగుతున్న బిఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి విద్యార్థి అవగాహన సదస్సు సమావేశంలో పాల్గొన్న నర్సంపేట బీఆర్ఎస్వీ నాయకులు. .సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ వలన తెలంగాణకు జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ...బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని అందజేసిన సంక్షేమ పథకాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న నేటి వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా..ఎన్నికల సమయంలో విద్యార్థిని విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి..విద్యార్థులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి..జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు సరైన రీతిలో కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పబోతున్నామని టిఆర్ఎస్వి రాష్ట్ర విద్యార్థుల సమావేశం వేదిక ద్వారా తెలియచేయడం జరిగింది ..ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ కన్వీనర్ సదరం వినయ్ కుమార్, పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్, టిఆర్ఎస్వి యూనివర్సిటీ నాయ కులు కందికొండ తిరుపతి, బిఆర్ఎస్వి నాయ కులు కాలే రాజు, ఎర్నం మధుసూ దన్,పొనకంటి రవీందర్ ,బానోతు సురేష్ నాయక్,ఎండి బోలె పాషా తదితరులు పాల్గొన్నారు..

## ఆర్ బిఎస్ కె వాహనాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

■ ఆర్ బి ఎస్ కె జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీహరి





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 26:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆర్.బి.ఎస్.కె ఐదు జిల్లాల అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీహరి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్ హెచ్ఎం) పరిధిలో పనిచేస్తున్న. ఆర్. బి.ఎస్.కె (రాష్ట్రీయ బాల్య స్వస్తియ కార్యక్రమం) ఓనర్స్, డ్రైవర్స్ కి సంబంధించిన ఆరు నుండి తొమ్మిది నెలల వరకు వాహనాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని ఆరోగ్య బృందం వాహనాల ఎందుకంటే మాకు ఎల్లాంటి సమాచారము లేకుండా ఒక రాజన్నసిరిసిల్ల లో మా ఆర్.బి.ఎస్.కె వాహనాలను తీసివేయడం జరిగింది కావున యజమానులను ఆదుకోవాలని కోరారు బిల్స్ రాకపోవడంతో వెహికల్స్ మెంటెనెన్స్, డీజిల్ తోపాటు మా కుటుంబ పోషణ పిల్లల స్కూల్స్ కాలేజీ ఫీజులు లాంటివి భారంగా మారింది వాహనాల యొక్క ఈఎంఐ లు ఇన్సూరెన్స్ లు కట్టడం చాలా ఇబ్బందిగా మారింది అధిక వడ్డీని తట్టుకోలేక మా ఇంటి వారి బంగారం తాకట్టుపెట్టి వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఏర్పడింది కావున ఇప్పటికైనా మాకు రావాల్సిన పెండింగ్లో ఉన్న బిల్స్ రిలీజ్ అయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని లేనిచో మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు

## ఈరోజు నెహ్రూ యువ కేంద్రం (మై భారత్) పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్






పెద్దపల్లి జిల్లా (తెలంగాణ దినపత్రిక) జులై 26: పెద్దపెల్లి జిల్లా లోని స్థానిక ట్రినిటీ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ప్రిన్సిపల్ రామ్ చందర్ గారు ఎక్స్ ఆర్మీ హవల్దార్ సతీష్ గారు మాట్లాడుతూ దేశభద్రతలో మన భారత సైనికుల పోరాటం ఎంతో గొప్పది 1999 మే 3 నా కార్గిల్ జిల్లాలో నియంతరణ రేఖ వెంబడి భారత పాకిస్తాన్ మధ్య కార్గేల్ యుద్ధం ప్రారంభమైంది , దీనిని భారత సైన్యం ఆపరేషన్ విజయ్ అనే కోడ్ నేమ్ ను పెట్టింది అంతటి చలిలో మంచులో పర్వతాలలో దాదాపు 60 రోజులపాటు జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారు ,527 మంది భారత సైనికులు అమరులయ్యారు , చివరికి జులై 26 అరుణ భారత్ భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పి కొట్టి భారత దేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించింది, ఇలా మన భారత సైన్యం పోరాటంలో అనేకమంది సైనికులు అమరులయ్యారు వారిని స్మరించుకుంటూ మనం ఈ కార్గిల్ విజయోత్సవ దివాస్ ని జరుపుకుంటున్న అని అన్నారు , కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు కార్గిల్ యుద్ధం లో జరిగిన పోరాటంపై ఉపన్యాస పోటీలు మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది, విజయ్తులగా నిలిచిన వారికి అతిథులచే బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం,మై భారత్ వాలంటరీ రేష వేణి మహేష్ , స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు దాడి శ్రీనివాస్ వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు,

## అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

■ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



పెగడపల్లి మండలం (తెలంగాణ పత్రిక) జూలై 26:గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.
ధర్మపురి నియోజకవర్గంలోని పెగడపల్లి మండలంలో రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో అర్హులైన 4,468 లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు.అదే విధంగా 62 మంది లబ్దిదారులకు 62,07,192 విలువగల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవలో కానీ లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ధాన్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు. తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశం కలుగనుంది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత,జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, డిఆర్డిఒ రఘువరన్, ఎంపిడిఒలు,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొదెం మధుచంద్ర జన్మదిన వేడుకలు



**వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జులై 26 :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ఎంబి గెస్ట్ హౌస్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్యే మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదెం వీరయ్య కుమారుడు పొదెం మధుచంద్ర కి ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ నాయకులు. (ఎంపీటీసీ )గార్లపాటి రవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుందర్రావు( మాస్టర్ ) మధుకూరి ప్రసాద్ చిట్టెం వాసు ఎస్సీ సెల్ డివిజన్ చైర్మన్ రావుల నాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిమల్ల దేవ యాసం రమేష్ కండగర్ల నాగేశ్వరరావు చెన్నం తిరుపతి ప్రసాద్.తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి




**జన్నారం బోజనపు సురేందర్ జూలై 26 (తెలంగాణ పత్రిక) :**జన్నారంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం జన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. జన్నారంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. దీంతో విద్యార్థులు మధ్యలోనే చదువును ఆపివేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డికి సంఘీభావం తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు



**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూలై 26 :**బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సంఘీభావం తెలిపిన శేరిలింగంపల్లి నాయకులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు సంఘీభావంతెలిపారు. ఈరోజు శనివారం కొండాపూర్ లోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వంలోని బిఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి చేనుకున్నారు. అనంతరం ఆయనకు తాము సంఘీభావం తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం అన్నారు. అనవసరంగా ఉద్రిక్త వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయరాదని ఆయన సూచించారు. రాజకీయంగా చేసే విమర్శలకు పత్రికాముఖంగా ఖండించాలి తమ వైఖరిని చెప్పాలని కానీ ఇలా ఉద్రిక్తతలు సృష్టించేలా దాడులు చేసేలా ప్రేరేపించడం అన్యాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులామంతా సమిష్టిగా పోరాటం చేస్తూ పార్టీకి పూర్వం వైభవం తీసుకొస్తామన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్గిల్ దివస్ సందదర్బంగా అమర సైనికులకు ఘన నివాళ్ళు



**డోర్నకల్ జులై 26 (తెలంగాణ పత్రిక) :**మహబూబాబాద్ జిల్లా లోని మరిపెడ మండలం కేంద్రం లో కార్గిల్ దివస్ సందదర్భంగా అమర సైనికులకు నివాళులు అర్పించడం జరిగింది కార్యక్రమంలోకార్గిల్ సొసైటీ చైర్మన్ మరియు కార్గిల్ స్తూప నిర్మాణ కర్త గాదె రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మేకల కృష్ణయ్య పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి సైనిక సేవలు ఎవ్వరు మరువలేనివి వారు లేనిదే మనం లేమని దేశంలోని ప్రతి పౌరుడు దేశం కోసం అమరులైన కుటుంబాలకు అండగా మేమున్నాం అని బరోసా కల్పించే విధంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రతి కుటుంబం నుంచి దేశంకోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ఒక సైనికున్ని తయారు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి అని వారు తెలిపారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కు దిశ సమావేశానికి వచ్చిన పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డికి స్వాగతం పలికిన

■ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జూలై 26 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన (దిశ) సమావేశానికి పాల్వంచ వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు శ్రీ రామసహాయం రఘురాం రెడ్డికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. శనివారం కలెక్టర్ కార్యాలయం వద్ద,కొత్వాల, తో పాటు కాంగ్రెస్ శ్రేణులు ఆయనను శాలువా మరియు బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పాబోలు నాగేశ్వరరావు,మాలోత్ కోటి నాయక్, భూక్య గిరి నాయక్, ధర్మసోత్ ఉపేందర్, కాపర్తి వెంకటాచారి, వాసమల్ల సుందర్రావు, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

■ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ (పీపీఈ కిట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవ, శ్రమ వెలకట్టలేనిదని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేలా చూస్తూ, కరోనా వంటి విపత్కర సమయంలో కూడా తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కూడా ఎంతో కీలకమని, వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ వ్యక్తిగత రక్షణ కోసం ఈ కిట్లను వినియోగించుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ, ఏఎంహెచ్ఓ కవిత, ఎస్ఎఫ్ఏ లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక పీఎస్ లో సీఎం రేవంత్ రెడ్డి పై ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు




**వీణవంక ప్రతినిధి,జులై 26( తెలంగాణ పత్రిక) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై నిరాధారమైన అరోపణలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని మండల బీఆర్ఎస్ నాయకులు ఎస్ఐ ఆవుల తిరుపతికి ఫిర్యాదు చేశారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ తిరుపతికి బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశాల్లో, పబ్లిక్ ప్లాట్ఫామ్స్ కేటీఆర్పై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రత్యేకంగా హీరోయిన్ల ఫోన్ ట్యాపింగ్ చేశారనే అసత్య వ్యాఖ్యలు పరువునష్టం కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు. రాజకీయపరమైన విమర్శలకన్నా వ్యక్తిగత జీవితంపై దాడి చేయడమేనని తెలిపారు. నిరాధారమైన ఆరోపణల వల్ల కేటీఆర్ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా పార్టీ కార్యకర్తల్లో ఆందోళన నెలకొంటుందని, మహిళల ఆత్మాభిమానాన్ని కూడా దెబ్బతీసేవిధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయిఉండి ఇలా బాధ్యతారహితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేఖంగా ఉందని, ఈ విషయంపై విచారణ జరిపి సీఎం రేవంత్రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక- తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల-సాదవరెడ్డి, సింగిల్విండో చైర్మన్ ఎం. విజయభాస్కర్రెడ్డి, వైస్ఎంపీపీ లత-శ్రీనివాస్, వీణవంక గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్ళపెల్లి మహేశ్, నాయకులు కనకం అనిల్, దాసారపు రమేష్, తదితరులు ఉన్నారు.

# మంత్రి తుమ్మల ద గ్రేట్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**తెలంగాణ పత్రిక జులై 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :**రఘునాథపాలెం మండలం రైతాంగం జేజేలు పలుకుతున్నారు సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి తుమ్మల గారు ఉన్నప్పుడు కరువు ప్రాంతం అయినా వేంసూరు మండలానికి బేతుపల్లి వరద కాలువ ద్వారా ఆ ప్రాంత రైతులను ఆదుకున్నారు పాలేరు నియోజకవర్గంలో ఉన్నప్పుడు భక్త రామరాజు ప్రాజెక్టు నిర్మించి ఆ ప్రాంత రైతాంగం గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు ఇప్పుడు ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలానికి మంచుకొండ లిఫ్టు స్కీం ద్వారా సుమారు 34 చెరువులను నింపి ఆ ప్రాంత రైతుల్లో అపర భగీరథులుగా నిలిచారు అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యములు చేసే సీతారామ ప్రాజెక్టు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారు తుమ్మల ద గ్రేట్ లీడర్ పదవులు వస్తూ పోతూ ఉంటాయి చేసిన పనులే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు దీప్లా నాయక్ తాతా రఘురాం దుంపటి నగేష్ బానోత్ కోటేష్ నాయక్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా కల్లూరి హనుమంతరావు




**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 25 :**తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మున్నూరు కాపు బాంధవుల అభివృద్ధి కోసం కల్లూరి హనుమంతరావు కృషి చేస్తున్న విషయం తెలిసిందే. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న కల్లూరి హనుమంతరావు పాత్రను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మునురుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమితులైన కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం నియమ నిబంధనలకు,రాష్ట్ర కమిటీ ఆదేశాలను సారం మున్నూరు కాపుల సంక్షేమం,ఐక్యత,గురించి పాటుపడతానని,సమాజంలోని బహుజన కులాలతో ఐక్యతగా ఉంటూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో మున్నూరు కాపు సంఘం ఏ కార్యక్రమం నిర్వహించిన విజయవంతానికి కట్టుబడి పని చేస్తానని కల్లూరి హనుమంతరావు అన్నారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయ భూములకు సరిహద్దులు నిర్వహించిన రెవెన్యూ సిబ్బంది

■ కబ్జాలకు గురి కాకుండా చూడాలని భక్తులు విన్నపం





**భీమారం జులై 26 తెలంగాణ పత్రిక :**భీమారం మండల కేంద్రంలో శనివారం రోజున శ్రీ కోదండ రామాలయం యొక్క ఆలయ భూములను రెవెన్యూ సిబ్బంది సర్వేయర్ అశోక్ నాగరాజు మరియు బాలాజీలు సంయుక్తంగా సర్వే చేసి సరిహద్దులు నిర్వహించారు. దేవాలయానికి సంబంధించిన భూములు ఇతరుల పేరులపై ఉండకూడదని గ్రామ ప్రజలు అన్నారు. దేవాలయ భూములు అన్యక్రాంతానికి గురికాకుండా ఉండాలని 1986 నుంచి ఇప్పటివరకు సరైన సరిహద్దులు లేకపోవడం వల్ల ఆలయ భూములకు రక్షణ లేదని ప్రజలు ఆరోపించారు. ఇక మీదట దేవాలయ భూమి కి పకడ్బందీగా సరిహద్దులు వేయాలని ప్రజలు కోరారు. అదేవిధంగా సి ఐ వేణుచందర్ ఆధ్వర్యంలో ఎస్ ఐ శ్వేత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఏ విధమైన అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకున్నారు. దేవాలయానికి సంబంధించి ఆలయ కమిటీ కి సంబంధించి నూతన కమిటీ సభ్యుల నియామకం గురించి గ్రామస్తులు ఆలయంలో మాట్లాడుకోవడం జరిగింది. ఆగస్టు 31వ తేదీన దేవాలయ కమిటీ ని ఎన్నుకోవడం గురించి మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునగరి కన్నయ్య, ప్రవీణ్ వివిధ పార్టీ నాయకులు కుల సంఘం నాయకులు గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీణవంక లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు





**వీణవంక ప్రతినిధి, జులై 26( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్న ఆదేశాల మేరకు శనివారం వీణవంక మండల కేంద్రం లో నిరసన తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ, మరో మారు ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయకుండ నోరు అదుపులో పెట్టుకోకుంటే ఇక మీదట గ్రామాలలో తిరుగననీయమని,ఖబర్దార్ కౌశిక్ రెడ్డి అని హెచ్చరిస్తూ, వెంటనే బేషరత్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పకపోతే నియోజకవర్గంలో తిరుగనీయకుండా తరిమికొడతామని , మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్ లు మాట్లాడుతూ.. ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిరెడ్డి పై వెంటనే కేసు ఫైల్ చేయాలని వీణవంక పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగిందని, వెంటనే కేసు బుక్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతి రెడ్డి, మ్యాక వీరయ్య, పంజాల సతీష్, నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి,ఉయ్యాల నాగరాజ్,మార్కెట్ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి,మాదాసు సునీల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతరవేన సతీష్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి, ఒరేం అఖిల్,అందె కుమార్, బావు రాకేష్ చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలిస్ పాఠశాల కార్యక్రమం ను నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు

■ వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్






**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 26 :**ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ, గంజాయి వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే,రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చు అనే ఉద్దేశంతో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆలోచన మేరకు పోలీస్ పాఠశాల అనే ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించడ%శీ% జరిగింది. అందులో బాగంగా ఈ రోజు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆద్వర్యంలో గౌతమ్ మోడల్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ మాట్లాడుతూ పిల్లలకు సమాజం లో జరిగే సామాజిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అనే ఉద్దేశంతో పోలీస్ పాఠశాల కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు ,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు సైకిల్ నడిపేటప్పుడు,కుటుంబ సభ్యులతో కార్,బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించడం జరిగినది. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్రస్తుత%శీ% డిజిటల్ అరెస్టు,జాబ్ ఫ్రాడ్ ,సైబర్ స్లేవరీ, సైబర్ స్టేకింగ్ ,ఎపికె ఫైల్ లను ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు,ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. విద్యార్థులు తమ దృష్టి కెరీర్ మీద మాత్రమే ఉండాలని, నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుంధతి మరియు ట్రాఫిక్ సిబ్బంది సంతోష్ లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# తెచ్చిన నిధుల కన్నా రద్దు చేసిన నిధులే ఎక్కువ

- గత నిధులు రద్దుచేసి గిరిజన ప్రజల పైన కక్ష తీర్చుకుంటున్నా ఎమ్మెల్యే
- కాంట్రాక్టర్లను బెదిరిస్తూ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటున్నాడు
- అధికారులను బెదిరిస్తూ ఇష్టారీతిన రోడ్ల నిర్మాణ పనులు చేస్తున్నారు
- బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేక జీవుల ద్వారా ఎస్ టి ఎస్ డి ఎఫ్ జిఓ నెంబర్ 242 . 260 ద్వారా 53 కోట్ల నిధులతో 37 రోడ్లను సుమారు 74 తండాలను కలుపుతూ నిర్మించే రోడ్లను మంజూరు చేశాను
- నెక్కొండ నల్లబెల్లి మండలంలో జీవో నెంబర్ 242 ద్వారా మంజూరైన 13 రోడ్లు 17 కోట్ల 69 లక్షలతో మంజూరైన రోడ్లను రద్దు చేశారు
- ఎమ్మెల్యే పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**నర్సంపేట జులై 26 తెలంగాణ పత్రిక :**నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ...ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో గెలిచిన ఎమ్మెల్యే తెచ్చిన నిధులు రద్దు చేసిన నిధుల పైన ప్రజలకు సూటిగా సమాధానం చెప్పాలి...బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి తండాకు బీటి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ప్రత్యేక జీవోల ద్వారా ఎస్టీ ఎస్ డి ఎఫ్ జీవో నెంబర్ 242 ,260 ద్వారా 53 కోట్ల నిధులతో 37 రోడ్లను సుమారు 74 తండాలను కలుపుతూ నిర్మించే రోడ్లను మంజూరు చేసాను..నేడు గెలిచిన ఎమ్మెల్యే వాటిని రద్దు చేసి నియోజకవర్గ గిరిజన ప్రజల పైన కక్ష తీర్చుకుంటున్నాడు..గత 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో గెలిచిన ఎమ్మెల్యే తెచ్చిన నిధుల కన్నా రద్దు చేసిన నిధులే ఎక్కువ..గిరిజన తండాలకు శాశ్వత రవాణా సౌకర్యం కల్పించుటకు తండాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నేను నిధులు తీసుకువస్తే కుట్రపూరితంగా రోడ్లను రద్దు చేయడంతో పాటు కేవలం తన ఏజెన్సీ మాత్రమే పనులు చేయాలి మిగతావారు ఎవరు పనులు చేయకూడదు అని కాంట్రాక్టర్లను బెదిరిస్తూ రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకుంటున్నాడు..టెండర్లు పూర్తి చేసుకొని పురోగతిలో ఉన్న పనులను కూడా రద్దు చేయాలని అధికారుల పైన ఒత్తిడి తెస్తూ రాతపూర్వకంగా లెటర్లు పెడుతున్నాడు..నిబంధనలకు విరుద్ధంగా తన సొంత ఏజెన్సీ పేరుమీద రోడ్లను మార్చుకొని నాణ్యత ప్రమాణాలు పాటిం చకుండా , అధికారులను బెదిరిస్తూ ఇష్టారీతిన రోడ్ల నిర్మాణ పనులు చేస్తున్నారు..నెక్కొండ,నల్లబెల్లి మండలంలో జీవో నెం బర్ 242 ద్వారా మంజూరైన 13 రోడ్లు, 17 కోట్ల 69 లక్షలతో మం జూరైన రోడ్లను రద్దు చేశారు ,తండలవారీగ వాటి వివరాలు...

### నెక్కొండ మండలంలో రద్దు కోరిన రోడ్ల వివరాలు

1. బీటీ రోడ్డు నిర్మాణం పిఆర్ రోడ్డు సూరిపల్లి నుండి మడిపల్లి తండా వరకు. 2 కిలోమీటర్లు - 1 కోటి 60 లక్షలు.2. బీటీ రోడ్డు నిర్మాణం రోడ్డు, చిన్న కోర్పోలు నుండి కునుసోత్ తండ వరకు 2.5 కిలోమీటర్లు - 2 కోట్లు.3. బీటీ రోడ్డు నిర్మాణం ఆర్ అండ్ బి రోడ్డు బంజరపల్లి హనుమాన్ గుడి నుండి దేవనాయక్ తండ వయా ధర్మ తండా వరకు. 2 కిలోమీటర్లు, 2 కోట్లా 8 లక్షలు.4. ఆర్ అండ్ బి రోడ్డు నుండి సూరేపల్లి0.50 కిలోమీటర్లు 45 లక్షలు

### నల్లబెల్లి మండలంలో రద్దుకోరిన రోడ్ల

వివరాలు..1. బీటీ రోడ్డు నిర్మాణం- పిఆర్ రోడ్డు - వీర్య తండా వయా రామారావు తండా - మేడిపల్లి రోడ్ వరకు 2.50 కిలోమీటర్లు 1 కోటి 90 లక్షలు.2. బీటీ రోడ్డు నిర్మాణం- పిఆర్ రోడ్డు, కొండాపూర్ నుండి గణేష్ నగర్ కొండా పూర్- కొండాపూర్ గ్రామ పంచాయతీ.2.50 కిలోమీటర్లు - 1 కోటి 20 లక్షలు.3. బీటీ రోడ్డు నిర్మా ణం- బుచ్చిరెడ్డి తండా పిఆర్ రోడ్డు నుండి మూడు చెక్కలపల్లి వరకు, బుచ్చిరెడ్డిపల్లి తండా గ్రామపంచాయతీ. 3 కిలోమీటర్లు -2 కోట్లు.4. బీటీ రోడ్డు నిర్మాణం పిఆర్ రోడ్ మూడు చెక్కలపల్లి నుండి గోవిందా పూర్ వయా లైన్ తండా వరకు. మూడు చెక్కలపల్లి గ్రామపంచాయతీ. 0.7 మీటర్లు - 56 లక్షలు.5. బీటీ రోడ్డు నిర్మాణం- పిఆర్ రోడ్డు నుండి నాగరాజు పల్లి తండా వరకు నాగరాజుపల్లి గ్రామపంచాయతీ.0.75 కిలోమీటర్లు, - 50 లక్షలు.6. బీటీ రోడ్డు నిర్మాణం- ఆర్ అండ్ బి రోడ్డు వేద నగర్ నుండి గోవిందపూర్ ఎక్స్ రోడ్డు వరకు. గోవిందపూర్ గ్రామపంచాయతీ. .1 కిలోమీటర్ల - 70 లక్షలు.7. బీటీ రోడ్డు నిర్మాణం-ఎన్ హెచ్- 365 భిటి రోడ్డు నుండి చిన్నతండ వరకు. బజ్జు తండ గ్రామపంచాయతీ. నల్లవెల్లి మండలం.1 కిలోమీటర్ల- 70 లక్షలు.8. బీటీ రోడ్డు నిర్మాణం పిఆర్ రోడ్, కొండాపూర్ నుండి మురళి నగర్ వరకు. కొండాపూర్ గ్రామపంచాయతీ. నల్లబెల్లి మండలం. 4.20 కిలోమీటర్లు, - 2 కోట్లు.9. బీటీ రోడ్డు నిర్మాణం- ఎన్.హెచ్-365 రోడ్డు నుండి గోవిందపూర్ ఎక్స్ రోడ్డు వరకు వయా పంతులుపల్లి. మామిండ్ల వీరయ్య పల్లి గ్రామపంచాయతీ. నల్లబెల్లి మండలం. 4కిలోమీటర్ల - 3 కోట్లు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు ఎన్నో రకాలు, అన్నింటికీ అప్రమత్తత ప్రధాన అస్త్రం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

- ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు అధికమయ్యే ప్రాబల్యం ఎక్కువ.
- సైబర్ నేరానికి గురైతే 1930 కి సంప్రదించాలి లేదా లో ఫిర్యాదు చేయాలి.
- సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్స్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ ప్రస్తుతం జిల్లాలో నమోదవుతున్న ఫిర్యాదులు.
- ఈవారం జిల్లా సైబర్ క్రైమ్ లో 14 ఫిర్యాదులు నమోదు.
- సైబర్ క్రైమ్ పై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి పర్యవేక్షణ, బాధ్యతలకు సత్వర న్యాయం అందించే దిశగా కృషి



**(తెలంగాణ పత్రిక) అదిలాబాద్ జిల్లా జులై 26 :**ఆధునిక సమాజంలో సైబర్ నేరాల ద్వారా నేరగాళ్లు అమాయకులను బురిడీ కొట్టిస్తూ డబ్బు దోచుకుంటున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని ఎలాంటి అత్యాశతో డబ్బులను పోగొట్టుకోకుండా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, గతవారం జిల్లా సైబర్ క్రైమ్ బృందానికి వచ్చిన ఫిర్యాదులపై వివరించారు. ఈవారం జిల్లా సైబర్ క్రైమ్ బృందానికి 14 ఫిర్యాదులు అందాయని అందులో డబ్బు అత్యాశతో ప్రజలు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఉన్న వారిని సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఉచ్చులోకి దించుతూ వారి డబ్బును కాజేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నూతన సైబర్ క్రైమ్ పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు డెబిట్ కార్డు ఫ్రాడ్, సోషల్ మీడియా ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ లాంటివి జరుగుతున్నాయని వాటి వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతవారం ఆదిలాబాద్ జిల్లాలో నమోదైన పలు ఫిర్యాదుల వివరాలు.

- ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లోని పరిధిలో సిఐడి అధికారులు అంటూ ఫోన్ ద్వారా బెదిరించి నువ్వు అశ్లీల దృశ్యాలు చూస్తున్నావు నీపై ఫిర్యాదు వచ్చింది డబ్బులు పంపకపోతే కేసు నమోదు చేస్తామంటూ బెదిరించగా బాధ్యతలు 17వేల రూపాయలను పంపి మోసపోవడం జరిగింది.
- మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బాధితునికి లోన్ ద్వారా 50 వేల రూపాయలను అందజేస్తామని వివరాలన్నీ సేకరించి అతని వద్ద నుండి 20 వేల రూపాయలను తస్కరించడం జరిగింది.
- ఇచ్చోడ మండలంలోని ఒక బాధితుడు ఇన్స్టాగ్రామ్ నందు భారత్ ఫర్టిలైజర్ అనే లింక్ ని ఓపెన్ చేసి బిజినెస్ ద్వారా అధిక డబ్బులు తక్కువ సమయంలో సంపాదించగలమని చెప్పిన సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి విడతల వారీగా దాదాపు 3 లక్షల రూపాయలను వారికి అందజేయడం జరిగింది.
- మావల పరిధిలోని ఒక బాధితుడు క్రెడిట్ కార్డు అప్లికేషన్ వీడియో కాల్ ద్వారా చేస్తూ తన స్క్రీన్ ని షేర్ చేయడం ద్వారా దాదాపు 70 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు అతని అకౌంట్ నుండి తస్కరించడం జరిగింది.
- బోత్ మండలంలోని ఒక బాధితునికి హెచ్డిఎఫ్సి క్రెడిట్ కార్డు లిమిట్ పెంపొందించుతామని చెప్పి ఫోన్ చేసి బాధితుని వివరాలు తీసుకొని కార్డు ద్వారా దాదాపు 42 వేల రూపాయలను తస్కరించడం జరిగింది.

వీరందరూ జిల్లా సైబర్ కార్యాలయంలో 1930 లేదా వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయగా, జిల్లా పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి వారి అకౌంట్లో ఉన్న డబ్బులను సాధ్యమైనంత వరకు ఫ్రీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అందుకే బాధితులు సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయామని గ్రహించిన వెంటనే గోల్డెన్ హవర్ గంటలోపు స్పందించి 1930 లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు %https://cybercrime.gov.in% లాగిన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలపై ఎప్పటికప్పుడు సైబర్ క్రైమ్ సిబ్బంది అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని, వీలైనంతవరకు అప్రమత్తతో ఉంటూ ప్రజలు సైబర్ నేరగాల ద్వారా మోసపోకుండా ఉండాలని సూచించారు.

# బరితెగింపు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ఔన్నత్యాన్ని నవ్వుల పాలు చేస్తున్నాడు

- కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండలం



**జమ్మికుంట జూలై 26 (తెలంగాణ పత్రిక) :**ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాడి కౌశిక్ రెడ్డి, ముఖ్యమంత్రి పట్ల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే తీరు రోజురోజుకు పాతాళానికి దిగజారుతోందని హుజురాబాద్ ఔన్నత్యాన్ని తన వ్యవహార శైలితో భాష తీరుతో బరితెగింపు వేషాలతో నవ్వుల పాలు చేస్తున్నాడని నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మంత్రుల మీద ఇలాంటి అనుచిత వ్యాఖ్యల్ని చేయడమంటే ఇది ముమ్మాటికి కేసీఆర్ కుటుంబమే పాడి కౌశిక్ రెడ్డితో ఈ రకమైనటువంటి వ్యాఖ్యలను చేపిస్తున్నట్టుగా మేము భావిస్తా ఉన్నాం. ఎందుకంటే గత పాలకులు బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ 10 ఏళ్లలో చేయని అభివృద్ధి, గత పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసాన్ని నేడు 18 నెలల్లోనే చక్కదిద్ది అనేక సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజల మెప్పు పొందడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు వరుసలో ఉండడం చూసి ఓర్వలేక కేసీఆర్ మరియు కేసీఆర్ కుటుంబమే పాడి కౌశిక్ రెడ్డితో ఇలాంటి అవాస్తవ సత్య దూరమైనటువంటి వ్యాఖ్యల్ని చేపిస్తున్నారు. పాడి కౌశిక్ రెడ్డికి మేము ఒక్కటే హెచ్చరిస్తున్నాం. ఎవరి మెప్పు కోసమో ప్రజా నాయకుల మీద ప్రజా ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మంత్రివర్గం మీద అవాక్కులు చవాక్కులు పేలితే చూస్తూ ఊరుకోమని, పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలు నిరూపించకపోతే ఏ గ్రామంలో తిరగనివ్వమని భౌతిక దాడులు కూడా వెనుకాడమని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. పాడి కౌశిక్ రెడ్డి గత చరిత్ర అంతా అత్యంత నీచపు చరిత్ర పెద్దోళ్ల మీద మాట్లాడి పెద్ద గొంతు వేసుకొని మాట్లాడితే నేను పెద్దోడిని అయిపోతాననే ఊహలో తేలి ఆడుతున్నటువంటి పాడి కౌశిక్ రెడ్డి నీ నోరు, నీ ఒళ్ళు అదుపులో పెట్టుకొని నువ్వు ఒక మనిషివని గుర్తుంచుకొని నువ్వు అన్నం తిన్నట్టుమాట్లాడమని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ, ముఖ్యమంత్రి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమకారుల మీద రాళ్లు రువ్విన తెలంగాణ ద్రోహి కౌశిక్ రెడ్డికి కేసీఆర్ పెద్దపీట వేసి ఉద్యమకారులను అవహేళన చేసి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే హుజురాబాద్ లో రౌడీయిజంతో, బెదిరింపులతో అధికార దుర్వినియోగం చేసి అక్రమ వసూళ్లకు పాల్పడి కేటీఆర్ బర్త్డేలకు టిఆర్ఎస్ పార్టీ మీటింగ్లకు బ్లాక్మెయిలింగ్ తో వసూలు చేసినటువంటి నీచపు చరిత్ర కౌశిక్ రెడ్డి, కౌశిక్ రెడ్డికి మహిళలంటే గౌరవం లేదు, అధికారులు అంటే గౌరవం లేదు, హుజురాబాద్ ప్రజలంటే గౌరవం లేదు, అందరి మీద ఇష్టారాజ్యంగా నోరు పారేసుకోవడం నోటికి వచ్చింది మాట్లాడడం వార్తలకు ఎక్కడం రాక్షసానందం పొందడం వాడి కౌశిక్ రెడ్డికి వెన్నతొ పెట్టిన విద్య,ఈ రకంగా ఇష్టారాజ్యంగా వాస్తవ దూరమైనటువంటి మాటలు మా ప్రభుత్వం మీద గాని, ముఖ్యమంత్రి మీద గాని, మాట్లాడితే తగిన గుణపాఠం చెప్పేందుకు కాంగ్రెస్ పార్టీ సైనికులు సిద్ధంగా ఉన్నారని భౌతిక దాడులకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కటి సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, కనుమల్ల రామకృష్ణ,కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్ , బుర్ర రమేష్ ,కారింగుల రాజేందర్, గైకోటి రాజు, మ్యాదద తిరుపతిరెడ్డి, బోగం సాయి, గురుకుంట్ల స్వామి, గూడెపు ఓదెలు, మీసా రాజయ్య, జిల్లెల్ల సందీప్ రెడ్డి, కుమారస్వామి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, భోగం చిరంజీవి, మారపెల్లి వేణు, మారపల్లి వంశీ, పుట్ట రాజు, ఆకినపల్లి వెంకటేష్, రావుల రాజబాబు, పైడిపల్లి వెంకటేష్, రామకృష్ణ, గణేష్, బిజిగిరి శ్రీకాంత్, బండి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న తాహసిల్దార్ ముప్పు కృష్ణ



**నల్లబెల్లి జులై 26 తెలంగాణ పత్రిక :**జిల్లా కలెక్టర్, వరంగల్ ఆదేశాల ప్రకారం, ఈరోజు జెడ్పిహెచ్ఎస్, నల్లవెల్లి మండలం మేడపల్లి నందు స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పాఠశాల లోని 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల విద్యార్థులకు తగు సూచనలు, ఆరోగ్యం న్యూట్రిషన్ భవిష్యత్ మార్గ నిర్దేశం గురించి వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో, యం. కృష్ణ, తహసీల్దార్, నల్లబెల్లి, మేడపెల్లి పి హెచ్ సి డాక్టర్ జ్యోతి ఏ. కృష్ణమూర్తి, హెడ్ మాస్టారు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పా ల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కు సమాయత్తం కావాలి

- బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మండల ప్రబారి, గడ్డం అశోక్ కుమారులు పిలుపునిచ్చారు



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాసమల్ల వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగినా సమావేశానికి, ముఖ్య అతిథిగా జిల్లా కౌన్సిల్ మెంబర్ మండల ప్రభారి, గడ్డం అశోక్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచే విధంగా పాటుపడాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపుని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాసమల్ల వేంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ నాయినీ ధర్మ రెడ్డి, మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, మేరుగు మల్లయ్య గౌడ్, సోము నాయక్, వడ్లకొండ యాకయ్య, యెలుగం రవి, ఉపేందర్ రెడ్డి, బండి వెంకన్న, బద్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



**తుర్కపల్లి, జూలై 26 (తెలంగాణ పత్రిక) :** విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం జరిగింది. బాధిత రైతు బిచ్చల ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తన పాడి గేదెను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న ట్రాన్స్ఫారం వద్ద ఉన్న పచ్చగడ్డిని మేస్తుండగా కరెంటు షాక్ తో పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. రోజు సుమారు 6 లీటర్లు పాలిచ్చే లక్ష రూపాయల విలువగానే పాడి గేదే మృతి చెందడంతో బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. తమ జీవనోపాధి దెబ్బతిందని, బాధిత కుటుంబాన్ని విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫర్మర్ ల వద్ద రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## అద్భుత ఫలితాలు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు గౌరవ కలెక్టర్ గారిచే సన్మానం పదవ తరగతి ఫలితాల్లో రాష్టస్థాయిలో





**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 26సంగారెడ్డి జిల్లా :** ద్వితీయ స్థానం సాధించి,ఐ ఐ ఐ టి బాసర %ఒ% మహబూబ్ నగర్ లలో అత్యధిక సీట్లు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం లో నిలిచి సంగారెడ్డి జిల్లా ప్రత్యేకత చాటుకుంది. ఈ రోజు కలెక్టరేట్ కార్యాలయం, సం గారెడ్డి నందు గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి పి . ప్రావీణ్య మేడం గారు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానించి వారికి వ్యక్తిత్వ వికాసం కు సంబంధించిన తొమ్మిది పుస్తకాల సెట్ ను ఇవ్వడం జరిగింది. విద్యార్థులు అందరూ భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారి తల్లిదండ్రులకు, వారు చదువుకున్న పాఠశాలకు పేరు తేవాలని, సంగారెడ్డి జిల్లాను విద్యారంగంలో ముందు ఉంచాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పైర్ నామినేషన్ సంబంధించిన కరపత్రాన్ని కూడా విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు సీఎంఓ వెంకటేశం ఏ ఎం ఓబాలయ్య డీఎస్ఓ పి.సిద్ధారెడ్డి, మండల విద్యాధికారి జోగప్ప, ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, యాదవ రెడ్డి, సోమశేఖర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలో జిల్లా కలెక్టర్



**తుర్కపల్లి, జూలై 26 (తెలంగాణ పత్రిక) :**ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని మూల స్వరూప, కోట మల్లమ్మ ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, బిస్మెట్ లెవెల్ వరకు రాగానే లక్ష రూపాయలు ఖాతాలో జమ చేస్తారని అన్నారు. గ్రామంలో 20 ఇందిరమ్మ ఇండ్లకు గాను 11 ఇండ్లు బిస్మిట్ లెవెల్ వరకు పూర్తయినట్టు తెలిపారు. మిగతా ఇండ్లు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఏజెన్సీ వారిని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అనిల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ టౌన్,జూలై 26(తెలంగాణ పత్రిక) :**పితృ వియోగానికి గురైన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ప్రైమ్ 9 న్యూస్ చానెల్ రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ కుటుంబాన్నిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. అనిల్ కుమార్ తండ్రి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శనివారం అల్గునూరు గ్రామంలోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మరణానికి దారితీసిన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సయ్య మృతిపై ఆయన తీవ్ర సంతాపం ప్రకటిస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్,తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,ముక్కిస రత్నాకర్ రెడ్డి,సిరిసిల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# గిరిజన ఆశ్రమ పాఠశాలలో హరితహారం



ఏన్కూర్ (తెలంగాణ పత్రిక)జులై 26 :ఏన్కూర్ మండలం మూల పోచారం గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఉత్సాహంగా హరితహారం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి. నాగరాజు,సీనియర్ ఉపాధ్యా యులు డిఎస్.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు.నాటిన మొక్కలకు నీళ్లు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి. నాగరాజు,సీనియర్ ఉపాధ్యాయులు డిఎస్. నాగేశ్వరరావులు మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన అటవీ ప్రాంతం పెరగటం వాటి వల్ల విరివిగా వర్షాలు కురుస్తాయని,రోడ్ల కి ఇరువైపులా చెట్లు నాటకం ద్వారా నివాసాలు,పంట పొలాలపై దాడి చేస్తున్న కోతులకు ప్రత్యామ్నాయం చూపటం జరుగుతుందని దానివలన వాటి నుండి రక్షణ పొందవచ్చునని అన్నారు.వాతావరణంలో ప్రాణవాయువును పెంచడం,పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం జరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.రవి, ఉపాధ్యాయులు బి.శోభన్, కే.శ్యామల,బి.రవి, ఏ.సుస్మిత, యం.చంద్రావు, పి.శ్రీనివా స్,బి.సింగ్యా, వి.రమేష్,జె. నాగేశ్వరరావు, డి.వెంకటరమణ,ఉషశ్రీ, బి.చందర్, టి.హరియా నాయక్,సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## షిరాక్స్ షాపును ప్రారంభించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, జులై 26 (తెలంగాణ పత్రిక) :సత్తుపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఐకెపీ ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో షిరాక్స్ షాపును శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్, ఏపిఎమ్, ఐకెపి సిసి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## చిన్నారిని ఆశీర్వదించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, జులై 26 (తెలంగాణ పత్రిక) :సత్తుపల్లి పట్టణంలో గల ఎమ్మార్ గార్డెన్స్ ఫంక్షన్ హల్ నందు శనివారం జరిగిన గొర్ల వెంకట్రామిరెడ్డి – బేబీ శ్రీ మనుమరాలి నూతన వస్త్ర అలంకరణ వేడుక కార్యక్రమంలో టైగర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని చి. సుదీక్ష రెడ్డి ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేషన్ కార్డుల పంపిణి



సత్తుపల్లి, జులై 26 (తెలంగాణ పత్రిక) :సత్తుపల్లి మండలం, కొత్తూరు గ్రామ రైతు వేదిక లో సత్తుపల్లి మండల, సత్తుపల్లి పట్టణం కు చెందిన లబ్ధిదారులకు ఈ రోజు మధ్యాహం 3:00 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులు అందించనున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు, సత్తుపల్లి పట్ట ణ, సత్తుపల్లి మండల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కొత్తూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ఉచిత వైద్య శిబిరం



గుండాల, తెలంగాణ పత్రిక: కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించి విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ విజయలక్ష్మి, మండల వైద్యాధికారిని హైమావతి ఆర్ బి ఎస్ కే రామన్నపేట టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రింగ్ రోడ్ లో ఆగిన మురుగు నీరు తొలగించిన సిబ్బంది



తల్లాడ,(తెలంగాణపత్రిక)జూలై26 :నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియన్ వారి సహకారంతో ఆగిన మురికి నీరు ను తొలగి స్తున్న మండల మరియు పంచాయతీ అధికా రులురింగ్ రోడ్ పరిసర ప్రాంతాల్లో ఆగిన మురుగునీరును తొలగించేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఎన్ హెచ్ ఎ ఐ వారి సహకారంతో రింగ్ రోడ్డు మధ్య భాగంలో ప్రోక్లైన్ సహాయంతో రంధ్రం చేసి ఆగిన మురుగునీరును తొలగించేందుకు మండల మరియు పంచాయతీ అధికారులు పనులను క్షుణ్ణ ంగా పరిశీలిస్తున్న తల్లాడ మండల ఎం డి ఓ సురేష్ బాబు, తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు ఏ ఈ కిరణ్ ఈ కార్యక్రమంలో ఎండిఓ సురేష్ బాబు పంచాయతీ సెక్రెటరీ కృష్ణారావు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యూరియా పంపిణీ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



తల్లాడ,(తెలంగాణ పత్రిక)జూలై26 :యూ రియా పంపిణీ కేంద్రాలైన తల్లాడ సొసైటీ, గంగిదేవిపాడు సొసైటీని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం సందర్శించారు.రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచిం చారు. జిల్లాలో అవసరమైన యూరియా అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. యూరియా, ఎరువుల యొక్క వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# వర్గ సామాజిక జమిలి పోరాటాలే దోపిడికి ప్రత్యామ్నయం

- సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలే మార్గం
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి





నర్సంపేట జులై 26 తెలంగాణ పత్రిక :కార్పొరేట్ పెట్టుబడి దారి అనుకూల పాలకుల దోపిడీ విధానాలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే ప్రత్యామ్నాయన్ని చూపిస్తాయని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రజా ఉద్యమాల నిర్మించాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర ప్లీనరీ సమావేశం కామ్రేడ్ ఎగ్గెని మల్లిఖార్జున్, ఐతం నాగేష్, మలోత్ ప్రత్యూష అధ్యక్ష వర్గంగా కరిమాబాద్ మున్నూరు కాపు సంఘం భవన్ లో జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలను కొనసాగిస్తూ ప్రజల ఆశలను అడియాశలు చేస్తున్నారని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలపై నిత్యవసర వస్తువుల ధరల భారం విపరీతంగా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు నిరుద్యోగం భారీగా పెరిగిపోతుందన్నారు. ప్రజల మధ్యన ఐక్యత లేకుండా కుల మత ప్రాంత విభేదాలతో రాజ్యాంగానికి వ్యతిరేకంగా మోడీ పాలన కొనసాగుతున్నదని నిర్బంధాలను ప్రయోగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సామాజిక వర్గ పోరాటాలను ఐక్యంగా నడిపించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు ఆ దిశలో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అనేక సమస్యలు తిష్ట వేశాయని గత ప్రస్తుత పాలకులు హామీలకే పరిమితం అవుతూ జిల్లా అభివృద్ధిని విస్మరించారని విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న పట్టించు కోకుండా పేదలు తలదాచుకోవడానికి గుడిసెలు వేసుకుంటే మాత్రం నానా బీభత్సం చేస్తూ నిర్బంధం ప్రయోగిస్తున్నారని రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ ను తీర్చి దిద్దుతామని గొప్పలు చెప్పి ఆచరణలో ప్రచార అర్భటం తప్ప చేసింది శూన్యమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా పోరాటాలే ప్రజా సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా అభివృద్ధికి తోడ్పాటును ఇస్తాయని అన్నారు.అనంతరం పార్టీ నగర నిర్మాణం ప్రజా పోరాటాలపై కామ్రేడ్ సుంచు జగదీశ్వర్ రిపోర్టు ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు నర్ర ప్రతాప్ మంద రవి కన్నం వెంకన్న వంగల రాగసుధ మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామి పరిమళ గోవర్ధన్ రాజు మాలోతూ ప్రత్యూష తాటికాయల రత్నం మాలి ప్రభాకర్ మహమ్మద్ ఇస్మాయిల్ నరసయ్య దాసు రవి రాజేందర్ యాదగిరి మాధవి స్వప్న లతోపాటు నగరంలోని ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల వల్ల ప్రయాణం చేయాలంటే ప్రాణ సంకటంగా మారింది

- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు



వెంకటాపురం( తెలంగాణ పత్రిక ) జులై 26 :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఇసుక లారీల వల్ల రోజు రోజుకు ప్రజలకు ప్రయాణం అంటేనే ప్రాణ సంకటంగా మారింది. ఇసుక కోసం క్వారీలకు వెళ్లె లారీల కోసమే రోడ్లు అన్నట్లుగా మారిపోతున్నాయి. లోడ్‌తో ఇసుక లారీలు వెళ్లడంతో రోడ్లపై భారీ గుంతలు ఏర్పడీ ప్రయాణం చేయడానికి తీవ్ర అంతరాయం కలుగుతుంది. దీనికి తోడు మరో వైపు ఏక్కడ పడితే అక్కడ లారీ డ్రైవర్లు లారీలను రోడ్ల మధ్యలో నిబందనలకు విరుద్ధంగా నిలిపి వేసి ప్రయాణికుల ప్రాణలతో చెలగాటం అడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం..ప్రయాణికులు భయపడుతున్నారు..నిత్యం ఇసుక లారీల రాకపోకలతో రోడ్లపై ప్రయాణం చేయాలి అంటేనే భయంగా ఉంటుదని ప్రయాణికులు అంటున్నారు. తెలంగాణం రోడ్డుపై వెలుతున్న ఒక ప్రయాణికుడిని ప్రశ్నించగా.. రోడ్లపై లారీలు ఏక్కడ పడితే నిలిపివేయడంతో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయాలన్న ఇబ్బందిగా భయంగా ఉంటుదని తెలిపాడు. ఒక పక్క ఇసుక లారీలతో రోడ్లపై ఏర్పడిన భారీ గుంతలతోనే ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుంటు మరో పక్క లారీలు రోడ్లపై నిలపడం అదీ కాక అధీక వేగంతో వస్తున్న ఇసుక లారీలను దాటి వెళ్లడం అంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టకోవాలసి వస్తుందని అవేదన
వ్యక్తం చేశాడు.పదిటైర్లు, పన్నెండు టైర్ల ఇసుక లారీలు అధిక లోడుతో వెంకటాపురం మండలం నుండి వివిధ ప్రాంతాలకు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నాయి.వీటి దెబ్బకు కోట్ల రూపా యలతో నిర్మించిన రో డ్లు, వంతెనలు ధ్వంసమైపోతున్నాయి. ఇసుక లారీలను చూసి ప్ర జలు, ప్రయాణికులు భయపడిపోతున్నారాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# మంత్రుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి



జమ్మికుంట జూలై 26 (తెలంగాణ పత్రిక) :బీసీ రిజర్వేషన్ కోసం ఆరాటపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి వస్తే భౌతికదాడి తప్పదని పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం కోల్పోయిన కేటీఆర్ కావాలనే కౌశిక్ రెడ్డికి బిస్కెట్లను విసురుతూ అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్నారని, సినీ హీరోయిన్ల ఫోన్లు టాపింగ్ చేసి కేటీఆర్ వేధింపులకు పాల్పడ్డారని అలాంటి నాయకుడి మాటలు విని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కుటుంబ సభ్యులమంతా కలిసి ఓటు వేయకపోతే చనిపోతామని నియోజకవర్గ ప్రజలను ప్రాధయపడ్డారని ఆ విషయం మరిచిపోవద్దని , కౌశిక్ రెడ్డి రౌడీ చరిత్ర ప్రతి ఒక్కరికి తెలుసునని పేర్కొన్నారు. మహిళలు ఓటు వేస్తే గెలిచిన కౌశిక్ రెడ్డి నేడు అదే మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం దూరంగా ఉందని సభ్య సమాజం తలదించుకునే విధంగా ఎమ్మెల్యే పనితీరు ఉందని ఆయన ఆరోపించారు.ఇదే తరహాలో మళ్లీ పునరావతమైతే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ మానుపాటి సూర్య, ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత, జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం, రాచపల్లి రమేష్, మండ అశోక్ ,నాయకులు సలీం ,వంగ రామకృష్ణ, సోమల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ దేవస్థాన పారిశుధ్య కార్మికుల సమస్యలపై మంత్రి సురేఖకు వినతిపత్రం సమర్పణ

- కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కడారి రాములు, అజ్జ వేణు డిమాండ్



వేములవాడ జులై 26 తెలంగాణ దినపత్రిక :సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో గత 15 నుంచి 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, జూలై 26న రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఓ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, మరియు సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద భీమా రూ.25 లక్షలు అమలు చేయాలని, దేవస్థానం ద్వారా కార్డులు జారీ చేయాలని, రోజుకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయడంతో పాటు అదనపు పనిగంటలకు అదనపు వేతనం చెల్లించాలనే డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని కూడా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐట యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, జిల్లా అధ్య క్షుడు అజ్జ వేణు, దేవాలయ పారిశుధ్య కార్మికులు దొబ్బల రేణు క, అడ్లూరి కేతవ్వ తదితరులు పాల్గొన్నారు. వినతిపత్రాన్ని స్వీక రించిన మంత్రి సురేఖ సమస్యలను పరిశీలించి సంబంధిత అ ధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పెబ్బేర్ ప్రవేట్ హాస్పిటల్'లా నిర్వాహకం వైద్యం చేయించుకున్న ప్రాణాలకు

- సరైన వసతులు లేకుండా ప్రవేట్ హాస్పిటల్స్
- వాహనాలు నిలుపుటకు స్థలం లేకున్నా అనుమతులు
- ఫైర్ ఆక్సిడెంట్ జరుగుతే హాస్పిటల్లో ఉన్న రోగుల పరిస్థితి ఏంటి




తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 26: పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ప్రవేట్ హాస్పిటల్లో నయా దందా? బతుకుతే ప్రాణం చేత పట్టుకొని పోవాలి ప్రాణాలు పోతే సెటిల్మెంట్ చేసుకొని పోవాలి ఇదే ఇప్పుడు ఇక్కడ జరుగుతున్న ప్రవేట్ హాస్పిటల్లా వ్యాపారం. ఏడాది పాటుగా చూసుకున్నట్లయితే పెబ్బేరు పట్టణ కేంద్రంలో ప్రవేట్ హాస్పిటల్లు నిత్యం వార్తలో నిలుస్తున్నాయి. ఏడాది క్రితం ఓ గర్భిణి ట్రీట్మెంట్ కోసం వస్తే సిజేరియన్ చేయగా శిశువు మృతి చెందింది. గత మూడు నెలల క్రితం పెంచికలపాడుకు చెందిన ఓ మహిళ జ్వరం వచ్చిందని హాస్పిటల్'కు వస్తే మూడు రోజులు ట్రీట్మెంట్ ఇచ్చి సీరియస్ కావడంతో హైదరాబాద్'కు తరలించారు. అక్కడికెళ్లేలోపే ఆమె చనిపోయింది. 45 రోజుల క్రితం గడువు మీరిన మెడిసిన్స్ విక్రయించి తప్పును కప్పిపుచ్చుకోవాలని చూశారు. ఇప్పుడు రాజు మృతితో అనేక ఆరోపణలతో ఈ హాస్పిటల్ యవ్వారం వనపర్తి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. శు క్రవారం హాస్పటల్'లో రాజు బంధువులు చేసిన ధర్నా కథనాలకు స్పందించి వనపర్తి డిఎంహెచ్ఓ శ్రీనివాసులు శనివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో సంఘటన జరిగిన హాస్పటల్'ను సందర్శించారు, రికార్డులను, సిసిటివి పిటేజులను, పరిశీలించగా, హాస్పటల్ సిబందిని శ్రీనివాసులు అడగా రాజుకు రెండు సార్లు హాస్పటల్'కు వచ్చి ట్రీట్మెంట్ తీసుకున్నాడు అన్ని చెపుతున్నారు. అదేవిదంగా డిహెచ్ఎంఓ సబ్ మెడికల్ ఆఫీసర్ కు బాధితుల వివరణ తీసుకోని, హాస్పటల్ సిబంది స్టేట్ మెంట్ తీసుకోవాలి అన్ని సూచించారు. బాధితులు నిన్న చెప్పిన విధానాన్ని బట్టి చూస్తే రెండవ సారి చూపించుకున్నాకనే మృతి చెందాడు అన్ని బాధితుని బంధువులు చెప్పారు. అసలు రాజు విషయంలో ఏం జరిగింది. హాస్పిటల్ వాళ్ళు చూపిస్తున్న రికార్డులు సీసీటీవీ ఫుటేజ్'లు ఆధారళ్ల? మెడికల్ అధికారులు రాజు కుటుంబాలకు న్యాయం చేస్తుందా! రాజుకు నలుగురు పిల్లలు ఉన్నారు ఇప్పుడు ఆ కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయింది అన్ని బంధువులు వాపోతున్నారు.

# భారత సైన్యం సాధించిన అద్భుత విజయం





ఖమ్మం జులై 26(తెలంగాణ పత్రిక ) :కార్గిల్ పర్వత ప్రాంతాల్లో పాకిస్తాన్ సైనికులు భారత సైన్యంపై జరిపిన దాడికి దీటైన జవాబు కార్గిల్ యుద్ధం ఈ యుద్ధంలో అమరులైన భారత జవాన్లను స్మరిస్తూ భారతదేశ విజయానికి వారు అర్పించిన త్యాగాలకు నివాళులర్పిస్తూ ప్రతి సంవత్సరం మనం జూలై 26వ తేదీ ని కార్గిల్ విజయ్ దివసుగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో కార్గిల్ విజయ్ దివాస్ ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన దేశభక్తి గీతాలు, సైనికుల వేషధారణలో చేసిన నృత్యాలు అందరిని అలరించాయి, ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అమరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులు దేశభక్తి ఎదురైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాకిస్తాన్ లాంటి దాయాది దేశాలు కవింపు చర్య కారణంగా భారతదేశం యుద్ధం చేస్తుందే తప్ప భారత్ ఎవరిపైనా దాడికి పాల్పడదని శాంతియుతంగా భారతిని కవ్విస్తే భారీ మూ ల్యం తప్పదని మన సైన్యాలు రుజువు చేశాయని పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ యుద్ధాంతరం పాకిస్తాన్ ఏకాకి దేశంగా ప్రపంచం ముందు నిలబడిందని అంతేకాకుండా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించే ఒక వికృత రాజ్యాంగ ప్రపంచానికి తేటతెల్లం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని భారత అమరవీరులకు నివాళులు అర్పించారు.

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు

- వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్
- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల
- శాఖ ,వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**వరంగల్ జిల్లా జులై 26 తెలంగాణ పత్రిక :**ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నాకూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబరును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం శాసనసభ్యులను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు.వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం నాడు వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, జెటర్రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనుల ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు.వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్ లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్ధిదారులను గుర్తించి 863 ప్లాట్‌లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలికసదుపాయాల కల్పన పూర్తికావాలని ఆదేశించారు. అలాగే వెటర్నరీ హాస్పిటల్, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలని, మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని టెండర్లు పిలవాలని సూచించారు. భద్రకాళి ఆలయ మాడవీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం , విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జి తో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంతవరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించామని, 2.06 కోట్ల రూపాయిలు మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. ఈ వర్షాకాలం పూర్తయిన వెంటనే ఈ చెరువు మట్టిని తరలించాలని మంత్రి సూచించారు. ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ కార్యక్రమాన్ని చేపడతామని దీనికి తగ్గట్టుగా నిర్మాణాలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. హాస్టల్ లో విద్యార్థులకు, హాస్పిటల్ లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడడానికి మండలానికి సంబంధించిన ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, , కె.నాగరాజు, గండ్ర సత్యనారాయణ, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలలో సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన

- నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి





**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 25 :**పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ విద్య పట్ల ఆయన ఉన్న శ్రద్ధ సక్తులే నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన శివ్వంపేట జూనియర్ కళాశాలలో ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యావంతులైన ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో రాణిస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్ధ ఆసక్తులతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్నారు. కళాశాల నిర్వహణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడంతో పాటు మరుగుదొడ్లు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థినీలు రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా కళాశాల భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని రాజిరెడ్డి పేర్కొనగా, అలాగే విద్యార్థినీ లకు తన సొంత నిధుల నుండి
తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా మరుగుదొడ్లు నిర్మాణం చేస్తానని నవీన్ గుప్తా హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆవుల రాజారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా, వెంకటరామిరెడ్డి, లక్ష్మీకాంతం, మాధవరెడ్డి, కమలా పూల్ సింగ్, వేణుగోపాల్ రెడ్డి, వారాల గణేష్, సుధీర్ రెడ్డి, దావూద్, పుట్ట మహేందర్,షబ్బీర్ కళాశాల లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించిన

- బీసీ సంఘం జిల్లా నాయకులు జక్కుల ఫాల్గుణ



**కొత్తగూడెం ఆర్ సి జూలై 26 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం పట్టణంలోని బాబు క్యాంప్ ఏరియాలో గల కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నూతన గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నుకోబడిన పసుపులేటి వీరబాబుని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల, ఆధ్వర్యంలో సభ అధ్యక్షులుగా కురిమెళ్ళ శంకర్, భూపతి శ్రీనివాసరావు, కొప్పుల రమేష్, ఆధ్వర్యంలో ఘనమైన సన్మానం జరిగినది, ఈ కార్యక్రమంలో బిసి జిల్లా నాయకులు జక్కుల ఫాల్గుణ మాట్లాడుతూ పార్టీలో 10 సంవత్సరాల పాటు నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ కోసం కష్టపడిన బీసీ బిడ్డ అయిన పసుపులేటి వీరబాబుని పార్టీ గుర్తించి గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడం భద్రాద్రి జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ, సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి పసుపులేటి వీరబాబు ని మల్లెల రామనాథం, మల్లెల ఉషారాణి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు , పితాని సత్యనారాయణ, మునిల,తాండ్ర వెంకటేశ్వర్లు,కోదాడ శ్రీనివాస్, రాజేశ్వరి, కొప్పుల రమేష్,కత్తి బాలకృష్ణ,జక్కుల పాల్గుణ, తదితర బహుజన బీసీ నాయకులు శాలువలు పూలమాల బోకెలతో పసుపులేటి వీరబాబుని ఘనంగా సన్మానించారు, అనంతరం పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ నేను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శ్రీమతి రేణుక చౌదరి కు ఎప్పటికీ రుణపడి ఉంటానని నాకు ఇచ్చిన ఈ గ్రంథాలే చైర్మన్ పదవిని తూచా తప్పకుండా నిరుద్యోగులందరికీ ఉపయోగపడేలా సేవలు చేస్తానని ముఖ్యంగా బీసీలు చేస్తున్న పోరాటాల మూలంగా బీసీ బిడ్డనైన నాకు ఈ అవకాశం కలిగిందని ఎప్పటికీ మీ రుణం తీర్చుకోలేనిది మీ బీసీ పోరాటాల వల్లే పదవులు వస్తున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరబాబు అభిమానులు వందలాది మంది పాల్గొని విజయవంతం చేశారు,

# విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు 'స్ఫూర్తి" కార్యక్రమం

- జిల్లాలోని 13 మండలాల్లోని 73 ప్రభుత్వ విద్యా సంస్థల్లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ





**వరంగల్ జిల్లా జులై, 26 తెలంగాణ పత్రిక :** విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు వినూత్నంగా 'స్ఫూర్తి" కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి శనివారం చేపట్టడం జరుగుతోంది.అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాలు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచనల మేరకు స్ఫూర్తి కార్యక్రమాలను శనివారం ఉదయం జిల్లాలోని 13 మండలాలలోని 73 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో 6 నుండి 12 తరగతుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులుగా నియమించబడిన వివిధ శాఖల జిల్లా అధికారుల పర్యవేక్షణలో, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి నిర్వహించడం జరిగింది.యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ విద్యార్థుల అభివృద్ధికి జారీచేసిన అంశాలను దృష్టిలో ఉంచుకొనిరాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకుజిల్లా కలెక్టర్ సత్య శారద ప్రత్యేక శ్రద్ధ వహించి రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు సామాజిక సమస్యలపై, జీవన నైపుణ్యాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం, పోషణ, ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై,స్వీయ అవగాహన సానుభూతి నైపుణ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, ప్రభావంతమైన కమ్యూనికేషన్, భావోద్వేగ సమతుల్యత నైపుణ్యాలు, ఒత్తిడిని జయించే నైపుణ్యములను విద్యార్థులకు కల్పిస్తూ 73 పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు.అనంతరం వన మహోత్సవం లో భాగంగా ఆయా పాఠశాలల ఆవరణలో అధికారులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యా రాణి పర్వతగిరి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ లో , గవిచర్ల మెడల్ స్కూల్ లో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, పర్వతగిరి మండలం సోమారం పాఠశాలలో డిఆర్డీఓ కౌసల్యదేవి, కెజిబివి వర్ధన్నపేట లో డీఈఓ జ్ఞానేశ్వర్, సంగె%శీ% మండలం కేజీబీవీలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, వర్ధన్నపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల రాయపర్తి లో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, దుగ్గొండి కేజీబీవీ లో జిల్లా ఉద్యానవనాల శాఖ అధికారి శ్రీనివాసరావు, నర్సంపేట్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో డిఎంహెచ్ సాంబశివరావు, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల నెక్కొండలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల సంగె%శీ%లో జిల్లా మైనార్టీ అధికారి రమేష్, కేజీబీవీ రాయపర్తి లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్,కొండూరు రాయపర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా అగ్నిమాపక అధికారి, కెజిబివి అశోకనగర్ నరంపేటలో సిటీడబ్ల్యూ ఓ సౌజన్య,జిల్లా, మండల స్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల ప్రిన్సిపాల్స్, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జయపాల్ రెడ్డి మెమోరియల్ అవార్డు నాకు ఇవ్వాలి తెలంగాణ శ్రీనివాస్ నాయక్

**నర్సంపేట జులై 26 తెలంగాణ పత్రిక :**కేంద్ర మాజీ మంత్రివర్యులు కి "శే " జయపాల్ రెడ్డి మెమోరియల్ అవార్డు నాలాంటి నికార్సైన ఉద్యమకారుడికి ఇవ్వాలని, అందులో నేను మొదటి వ్యక్తి అని సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ నా జన్మ హక్కు అంటూ రాష్ట్రం సిద్ధించేంతవరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు నాటి ముఖ్యమంత్రులైన రాజశేఖర్ రెడ్డి , రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి గార్ల తోపాటు డిప్యూటీ సీఎం దామోదరం రాజనర్సింహ అలాగే పిసిసి అధ్యక్షులు బొచ్చ సత్యనారాయణ , ప్రతిపక్ష వామపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు, రాఘవులు, నారాయణ, కిషన్ రెడ్డి ,విజయశాంతి, టైగర్ నరేంద్ర దేవేందర్ గౌడ్, కుల సంఘ నాయకులు మంద కృష్ణ మాదిగ, ఆర్ కృష్ణయ్య, బెల్లానాయక్ తో పాటు జాతీయస్థాయిలో మాత్మ గాంధీ మనవరాలు తారా గాంధీ భట్టాచార్య అలాగే ఏఐసీసీ చైర్పర్సన్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మేనకా గాంధీ, రామ్ విలాస్ పాశ్వాన్, లాలూ ప్రసాద్ యాదవ్ శరద్ గులాబీ నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్, యాదవ్ తో పాటు స్వామి అగ్నివేష్ తదితరులను కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత గురించి వివరించి వినతి పత్రాలు ఇచ్చిన ఘనత నాకే దక్కుతుందని ఈ అవకాశం 15 రోజులపాటు కేంద్రమంత్రి జయపాల్ రెడ్డి ఇంట్లో ఉన్నానని వారి ఆశీర్వాదం నాపై ఎల్లప్పుడూ ఉంటుందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అలాంటి జయపాల్ రెడ్డి మెమోరీస్ అవార్డు నాకు రాకపోవడం బాధాకరమని నేను రెడ్డి కులం వ్యక్తి కాదు కాబట్టి నాకు అవార్డు రాలేదని దుఃఖ స్వరంతో తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు

# కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ టౌన్,జూలై26(తెలంగాణ పత్రిక) :**ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు,కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, వర్షాల కారణంగా నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కాలువలు ఉప్పొంగి రోడ్లపైకి వర్షపు నీరు చేరి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా రోడ్లపై పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాము.ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే ట్రాఫిక్ సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకుని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్, కమిషనరేట్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, కమాండ్ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలం అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సూచనలు



**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జులై 26 :**మండల పరిధిలో తీవ్ర వర్షాల నేపథ్యంలో వచ్చే 3 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించిన విషయం తెలిసిందే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏనుకూరు మండలం తహసిల్దార్‌సి హెచ్ శేషగిరిరావు మండల ప్రజలకు తగు సూచనలుఅత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.నీటిలో ఉండే వంతెనలు, కట్టలు దాటవద్దు.జలపాతాలు, వాగులు, నదులు, చెరువులకు వెళ్లవద్దు.ఎలక్ట్రిక్ పోల్‌లు, వైర్లను తాకవద్దు.బట్టలు అరేసే ఇనుప వైర్లను తాకవద్దు.పురాతన భవనాలకు దగ్గరగా ఉండవద్దు.చేపల వేటకు వెళ్ళవద్దు.తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.అందరూ అప్రమత్తంగా ఉండగలరు.తహశీల్దార్ తెలిపారు.

# కేటీపీఎస్ ఫోర్ మెన్ రామనీలా ప్రసాద్ మృతి పట్ల సంతాపం తెలిపిన

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జూలై 26 (తెలంగాణ పత్రిక) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ కర్మాగారంలో గ్రేడ్ వన్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న ముళ్ళపూడి రామ్ నీళ్ల ప్రసాద్ మరణించారు, కేటీపీఎస్ కాలనీలోని ఆయన నివాస క్వార్టర్లో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో దోర్నాల పాపారావు,దోర్నాల వెంకటేశ్వరరావు, దోర్నాల మోహన్రావు,కొత్వాల సత్యనారాయణ,కొత్వాల ఉమామహేశ్వరరావు, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ,కార్మిక నాయకులు కేశ బోయిన కోటేశ్వరరావు,జాలే కరుణాకర్ రెడ్డి, మల్లికార్జున్,సందు ప్రభాకర్, వివిధ కార్మిక సంఘం నాయకులు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.తండ్రి శవానికి తలకొరివి పెట్టిన కుమార్తె,రామ్ లీలా ప్రసాద్ కి కుమారులు లేరు, ఇద్దరు కుమార్తెలే, పెద్ద కుమార్తె,సుస్మిత, తన తండ్రి చితికి నిప్పంటించి తలకొరివి పెట్టింది.

# కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్లు స్పెషల్ ఆఫీసర్ అజిత కుమారీ



**కూసుమంచి, జూలై 26(తెలంగాణ పత్రిక న్యూస్) :** కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామం వద్ద కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం నందు ఈనెల 28వ తేదీన సోమవారం రోజున ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ గ్రూపు నందు 23 సీట్లు ఖాళీగా ఉన్నాయనీ.ఈ ఖాళీలకు వెంటనే అడ్మిషన్లు జరుగుతున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అజిత కుమారి, శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల బాలికలు వారి యొక్క టెన్త్ మెమో, టిసి, స్టడీ , సర్టిఫికెట్లు క్యాస్ట్ ,ఇన్కమ్ సర్టిఫికెట్లు ఆధార్ కార్డు,పాస్ ఫోటో తీసుకుని రావాలని కోరారు.

# బాధితురాలికి ఎల్ ఓ సి చెక్కు అందజేత

## నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 25 :**శివ్వంపేట మండలం కేంద్రానికి చెందిన పిట్ల రాధిక అనారోగ్యంతో బాధపడుతున్న ముఖ్యమంత్రి సహా నిధి నుంచి వచ్చిన 1,10, 000/- ఒక లక్ష పదివేల రూపాయలు విలువ చేసే ఎల్ ఓ సి చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందచేశారు ఈ కార్యక్రమంలో శివ్వంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్ శివ్వంపేట మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి మండల కాంగ్రెస్ నాయకుడు చెన్ను వెంకటరమణ



(తెలంగాణ పత్రిక )కూసుమంచి జూన్26 :బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లా అంతటా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు వంకలు పొంగిపొర్లే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు ఇంతకుముందు ఖమ్మం పాలేరు ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలని గుర్తు చేస్తూ ఇప్పటికైనా ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో నివసించేవారు. పెద్దలు చిన్నలు అన్ని జాగ్రత్తలతో ఉండాలని తడిచిన చేతులతో కరెంటు స్విచ్ బోర్డులను, కరెంటు స్తంభాలను తాక వద్దు.లి కూలిపోయే ఇళ్లల్లో కూడా నిలబడుద్దని పిలుపునిచ్చారు అధికార యంత్రాంగం సమయానికి స్పందించాలని కోరుతూ. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో తక్షణం సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రజల ప్రాణాలు ఆస్తులు కాపాడేందుకు అందరూ సహకరించాలని కోరారు

## మాదక ద్రవ్యాల సేవనం వ్యక్తుల దీర్ఘకాలిక సమస్యలకు కారణం

■ ఎం పి డి ఒ అనిల్ కుమార్





ధర్మసాగర్ జూలై 26 (తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల గ్రామం లోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్లో ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మాదకద్రవ్య రహిత సమాజ ఏర్పాటు కార్యక్రమం లో భాగంగా మండల విద్యాధికారి డాక్టర్ రామ్ ధన్ అధ్యక్షతన శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా ధర్మసాగర్ మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ మాదకద్రవ్యాల సేవనం వల్ల వ్యక్తులు కుటుంబాలు సమాజం తీవ్రమైన దీర్ఘకాలిక సమస్యల్లో కూరుకుపోతారని విద్యార్థులు యువత ఈ విషయం పట్ల జాగ్రత్తతో మసులుకోవాలని అన్నారు.ధర్మసాగర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దిలీప్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల సేవనం వలన శారీరక మానసిక ఆర్థిక సమస్యలతో పాటు రోడ్డు ప్రమాదాలు పెరుగుతాయని ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ సంస్థలతో పాటు పౌర సమాజం కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు. కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్నేహితుల ఒత్తిడితో గంజాయి ఆల్కహాల్ హెరాయిన్ కొకాయిన్ లాంటి మత్తు పదార్థాల బారిన విద్యార్థులు యువత పడి తమ బంగారు జీవితాలను నష్టపరచుకుంటున్నారని అందుకే వీటివల్ల సంభవించే శారీరక ఆర్థిక సామాజిక నష్టాలను తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని వక్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రినీ తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శరత్



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 25 : కేంద్రమైన శివంపేటలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, ఉమ్మడి మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ శరత్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలను, వైద్యాధికారి, సిబ్బంది హాజరు రిజిస్టార్లను, దవఖాన రికార్డులను పరిశీలించారు. దవాఖానకు రోజువారీగా పేషెంట్లు ఎంతమంది వస్తున్నారనీ స్థానిక వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు, మందుల నిల్వ గదిని తనిఖీ చేసి కాలం చెల్లిన మందులపై అక్కడ ఉండటంపై స్థానిక వైద్యాధికారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆకస్మిక సందర్శనలో మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీరామ్, డిప్యూటీ డిఎంహెచ్ వో సృజన స్థానిక వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

## నిరుద్యోగ సమస్యలతో బాధ పడుతున్న మన బోథ్ నియోజకవర్గ యువతి యువకులకు ఆశాజ్యోతి

■ మన అనిల్ జాదవ్ జాబ్ మేళా





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 26 :-స్వాతంత్ర్య భారత దేశంలో వెనుబడిన ప్రాంతం బోథ్ నియోజకవర్గ నిరుద్యోగ యువతి యువకుల బాధను చూసి వారికి ఒక ఉపాధి కల్పించాలన్న ఉద్యేశ్యంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శనివారం రోజునా ఇచ్చొడ మండల కేంద్రంలో రాయల్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. వేల సంఖ్యలో నిరుద్యోగులు వచ్చి ఇంటర్వ్యూలకు హాజర య్యారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ప్రతిభ కనబరిచిన నిరుద్యోగులకు సంబంధిత కంపనీల ఆఫర్ లేటర్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ జాబ్ మేళాకు మొత్తం రిజిస్ట్రేషన్ లు 6448 మంది చేసుకొని ఇంతటి వర్షంలో సైతం 4532 మంది హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు జరిగిన జాబ్ మేళాలో తక్షణమే మొదటి రౌండ్లోనే సెలెక్ట్ అయిన 312 మంది నిరుద్యోగులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నియామక పత్రలను అందజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ యువత అందరికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండలంలో గంజాయి పట్టివేత

మేడిపల్లి,భీమారం తెలంగాణ పత్రిక జూలై 26 :జగిత్యాల జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలం భీమారం గ్రామ శివారులో శనివారం గంజాయి పట్టుకున్నట్లు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి తెలిపారు.మేడిపల్లి పోలీసు వారికి భీమారం శివారులో ఇద్దరు వ్యక్తులు బీహార్ కు చెందిన బలరాం మరియు దిల్కుష్ లు అనుమానంగా కనిపించగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద 60 గ్రాముల గంజాయి దొరికినది. అట్టి వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు అందించాలని ఆయన కోరారు.గంజాయి కలిగి ఉన్నా, విక్రయించినా, సరఫరా చేసినా, వారికి సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార కార్యక్రమం




నేరేడుచర్ల, జూలై 26: తెలంగాణ పత్రిక :లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక అల్పాహార కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన, లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో, హరిహర వీరమల్లు సినిమా విజయవంతం అయిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.
ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ గ్రామీణ ప్రాంతాల్లో పేదవారికి సేవలందించడంలో ముందుండాలని, సేవ కార్యక్రమాల ద్వారా వారికి సహాయంగా ఉండేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సుమారు 200 మందికి అల్పాహారం అందించడం గర్వకారణమని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్లు లయన్ కొ కొణతం సీతారాంరెడ్డి, బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, క్లబ్ సీనియర్ సభ్యులు సూరిబాబు, గుండా సత్యనారాయణ, పూర్ణచంద్రారెడ్డి, రామస్వామి, లీలా శ్రీను, చిత్రం, లాయర్ విశ్వనాథ్, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు, చిలక రాజు శ్రీను, ధనుంజయ నాయుడు, శ్రావయ్య
తదితరులు పాల్గొన్నారు.
క్లబ్ సేవా కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు క్లబ్ నిర్వాహకులు తెలిపారు..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

■ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ పాపారావు






యాచారం జులై 26 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ పాపా రావు అన్నారు.శనివారం యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యచరణ జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న పాపా రావు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మలేకపోతున్నారని ఇచ్చిన హామీలు నిలబెట్టుకొక రోజుకొక మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ ఆచూకీ లేకుండా పోయింది అని రాబోయే స్థానిక ఎన్నికలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లి యాచారం మండలంలో జడ్పీటీసీ,ఎంపీపీ,గెలవడంతో పాటు ఎంపీటీసీ సర్పంచ్ లు ఎక్కువ స్థానాలు గెలవాలని అన్నారు.అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా పాల్గొన్న రంగా రెడ్డి జిల్లా ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు క్రమశిక్షణ కమిటీ సభ్యులు యాచారం మండలం ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్,ఎన్నికల మండల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ అందరూ సమిష్టిగా కష్టపడి ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేసి ఎక్కువ ఎంపీటీసీ,సర్పంచ్ లు గెలవాలని అన్నారు.కార్యక్రమం తదనంతరం కార్గిల్ దివాస్ సందర్భంగా సైనికులకు నివాళులు అర్పించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ శ్రీధర్ రెడ్డి,నాగిని యాదయ్య,గొల్లపల్లి జంగయ్య గౌడ్,గోగికర్ రమేష్,పగడాల శ్రీశైలం,మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్,పిఏసిఎస్ డైరెక్టర్ కొండా మధుకర్ రెడ్డి,మాజి సర్పంచ్ లు ఆంబోజి జగదీష్ యాదవ్,రాయకంటి విజయ్ కుమార్ తో పాటు నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ వాగుపై వంతెన నిర్మాణం వద్ద నీటి ప్రవాహం పెరుగుదల

■ గర్గుల్-రామారెడ్డి రహదారి తాత్కాలికంగా మూసివేత



కామారెడ్డి , జూలై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి , గర్గుల్ గ్రామాలను కలిపే ప్రధాన రహదారిలో గంగమ్మ వాగుపై వంతెన నిర్మాణం కొనసాగుతోంది. ఈ వంతెన పూర్తికాకపోవడంతో వాహనాలు తాత్కాలిక డైవర్షన్ రోడ్డుపై ప్రయాణిస్తునాయి. అయితే కురుస్తున్న వర్షాల వల్ల వాగులో నీటి ప్రవాహం తీవ్రమవడంతో ఈ మార్గం కూడా ప్రమాదకరంగా మారింది.నీటి ఉధృతి పెరగడం వల్ల ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు డైవర్షన్ రోడ్డుపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేశారు. ప్రజలు అనవసరంగా ఈ మార్గంలో ప్రయాణించవద్దని, అత్యవసర ప్రయాణాల కోసం మాత్రమే వేరే మార్గాలను వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.ప్రస్తుతం పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు, వంతెన నిర్మాణాన్ని అత్యంత వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే పనులు వేగవంతం చేయాలని చర్యలు చేపట్టారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో, మరోవైపు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరం.వంతెన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని ఆర్అండ్‌బీ శాఖ అధికారులు తెలిపారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి



నల్లబెల్లి జులై 26 తెలంగాణ పత్రిక :నల్లబెల్లి మండలం బోలోని పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి నర్సంపేట నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి రావు శివారెడ్డి మునీందర్ బాబు సింగ్ గ్రామ పార్టీ అధ్యక్షులు సిద్ధ సంతోష్ గ్రామ మాజీ సర్పంచులు పోలు దాసరి శంకరయ్య పోలు దాసరి భద్రయ్య బోళ్ల సుదర్శన్ తిప్పని లింగమూర్తి ఉపసర్పంచ్ మోత్కూర్ కుమారస్వామి గ్రామ ప్రధాన కార్యదర్శి బోలో సర్వేశం ఇందిరమ్మ కమిటీ సభ్యులు పూలు దాసరి శ్రీనివాస్ కలల సుధాకర్ యూత్ అధ్యక్షులు పోలు దాసరి రాము గాజర్ల అశోక్ గాజర్ల రవి గ్రామ ఇన్చార్జ్ ఇస్తారు శేఖర్ అన్న గ్రామ ప్రజలు ఈ సమావేశాలు పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న వారికి నా యొక్క పేరుపేరునా ధన్యవాదాలు

## పోతుల అజయ్ కుటుంబాన్ని సన్మానించిన, రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య



వీణవంక ప్రతినిధి, జులై 26( తెలంగాణ పత్రిక) :వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామం కు చెందిన పోతుల చంద్రయ్య-ఇందిర దంపతులు కూలీ పనులు చేస్తూ, తమ ముగ్గురు సంతానాన్ని తమలాగ కష్టపడకుండా మంచి ప్రయోజకులుగా చెయ్యాలనే ఉద్దేశంతో కష్టపడి చదివించగా తల్లి దండ్రుల కష్టాన్ని అర్థం చేసుకున్న ముగ్గురు పిల్లలు తల్లి దండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదివి కొంత కాలం క్రితం కూతురు, పెద్ద కొడుకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా మరో కుమారుడు అజయ్ కూడా ఇటీవల నిర్వహించిన సి ఆర్ పి ఎఫ్ ఉద్యోగ నియామకాల్లో అసిస్టెంట్ కమండెంట్ లో ఉద్యోగం సాధించిగా, శనివారం రెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య తల్లిదండ్రులను, అజయ్ ను సన్మానించి ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామ యువత వీరిని ఆదర్శంగా తీసుకుని ఉద్యోగాలు సాధించాలని కోరారు.మాజీ సర్పంచ్ వెంట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్య, ఎలుబాక రాజయ్య,సతీష్, కటుకోజుల సంపత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెట్టు ను ఢీ కొట్టిన కారు





భీమారం జులై 26 తెలంగాణ పత్రిక: భీమారం జైపూర్ మధ్యన గల వెలిశాల మల్లన్న దేవాలయం దగ్గర అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన కారు కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయని క్షతగాత్రులను 108 లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. కారులో ప్రయాణించిన వాళ్లని మంచిర్యాల కు చెందిన సంగోజు రామకృష్ణ తండ్రి కాంతయ్య వయసు 35 సంవత్సరాలు, మరియు కట్ట శాంత ప్రియా భర్త శ్రీనివాస్ ఆమె వయసు 53 సంవత్సరాలు మంచిర్యాల చెందిన వారిగా గుర్తించారు.
కేసు దర్యాప్తు చేస్తున్నట్లు భీమారం మండల ఎస్సై కే శ్వేతా తెలిపారు.

## మంచి నీటి సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ జులై 26 (తెలంగాణ పత్రిక):- హయత్ నగర్ పాత గ్రామంలోని కురుమ బస్తి పరిసర ప్రాంతాల్లో మంచినీటి సరఫరా తగినంత రావడంలేదని బస్తీ వాసులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి తెలపడం తో,శనివారం ఉదయం వారు జలమండలి సంబంధితో మంచినీటి సరఫరా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు బస్తీ వాసులకు ఎలాంటి మంచి నీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో జలమండలి ఇన్స్పెక్టర్ రమేష్,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేష్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్26 :బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు వంకలు పొంగిపొర్లే అవకాశం ఉందని బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ అన్నారు భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు కలగకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో నివసించేవారు పెద్దలు చిన్నలు అన్ని జాగ్రత్తలతో ఉండాలని తడిచిన చేతులతో కరెంటు స్విచ్ బోర్డులను, కరెంటు స్తంభాలను తాక వద్దు శిథిలవస్తలో ఉన్న ఇళ్లల్లో ఉండవద్దని పిలుపునిచ్చారు అధికార యంత్రాంగం సమయానికి స్పందించాలని కోరుతూ. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు ప్రజలు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు

## పేసా గ్రామ సభ ఆమోదం





వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జులై 26 : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని
మేజర్ గ్రామ పంచాయతీ లో పేసా గ్రామ సభ తీర్మానం మండల ఎంపిడివో రాజేంద్ర ప్రసాద్ ఎంపీ ఓ మేజర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభ లో 50 మంది సభ్యులు పేసా మొబలైజర్స్ పాల్గొనడం జరిగింది. పేసా గ్రామ సభ తీర్మానం వైన్స్ షాఫ్ పై తీర్మానం చేశారు. దీనికి అందరు సహకారం తీసుకోని తీర్మానం చేశారు. ఇందులో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించినట్లు సభ్యులు జెజ్జరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో చపాతీ, పూరి, భోజనం అందించాలి

■ అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 26 (తెలంగాణ పత్రిక):సంక్షేమ శాఖల వసతి గృహాల్లోని విద్యార్థులకు డైట్ ప్రకారం చపాతీ, పూరి, భోజనం సక్రమంగా అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. శనివారం ఐడీఓసి సమావేశ మందిరంలో బిసి, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు మరియు వార్డెన్లతో డైట్ ప్లాన్ పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వసతి గృహాల్లోని ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ప్రభుత్వం నిర్ధారించిన విధంగా చపాతీ, పూరి, భోజనాన్ని అందించాలని. ఎక్కడ కూడా విద్యార్థులను వంట పనులకు వాడకూడని , వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నందున వసతి గృహాల్లో అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. రైస్ బ్యాగ్ లను నేలపై కాకుండా స్టాండ్ ఏర్పాటు చేసి స్టోరేజీ చేయాలని సూచించారు. రైస్ బాగా లేకపోతే సంబంధిత తహసీల్దార్ లకు తెలిపి వెంటనే మార్చాలని. స్టోర్ రూమ్ లను పరిశుభ్రంగా ఉంచాలని, ఎగ్జిస్ట్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలి.., ప్రతిరోజూ మెనూ ప్రకారం స్టాక్ రిజిస్టర్లను వార్డెన్లు నిర్వహించాలని ఆదేశించారు. పాడైపోయిన బియ్యం, కూరగాయలతో భోజనం తయారు చేయకూడదని, విద్యార్థులు భోజనానికి ముందు హ్యాండ్వాష్ కొరకు ఏర్పాట్లు చేయాలని, వంట తయారు చేసేప్పుడు, వడ్డించే వారు కచ్చితంగా హ్యాండ్ గ్లౌజ్, మాస్క్ లను ధరించాలని, ప్రతి రోజు వాష్ రూమ్ లను శుభ్రం చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు హాస్టల్ లలో తరచు తనిఖీలు నిర్వహించాలని. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టళ్లలో మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే వెంటనే చేయించాలని, మేజర్ రిపేర్ వివరాల నివేదికను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖల అధికారులు నాగ రాజమ్మ, కవిత, వార్డెన్లు పాల్గొన్నారు.

# అనంతగిరి మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



అనంతగిరి : జూలై 26 :అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియను ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలో అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మండలంలో అర్హులైన 656 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు.అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 522 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు.మండలంలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు.రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని,ఆధార్ కార్డు,కరెంట్ కనెక్షన్,ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు,గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు,ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని ఆర్డీవో స్పష్టం చేశారు.రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హిమబిందు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,ఆర్ ఐ వెంకట నగేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,కొండపల్లి వాసు,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,జడ్పీటీసీ కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,ఈదుల కృష్ణయ్య,బాబు నాయక్,కృష్ణా నాయక్,వైస్ ఎంపీపీ రామ,వేనేపల్లి వెంకటేశ్వరరావు,నాగేందర్ రెడ్డి,కలకోవ వెంకటేశ్వర్లు,జొన్నల గడ్డ కోటేశ్వరరావు,బద్దం కృష్ణారెడ్డి,బుర్ర నర్సిరెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డి,హమనుతుల వెంకటయ్య,జ్ఞానేదార్ రెడ్డి,దస్తగిరి,అనిల్ రెడ్డి,నాగుల మీరా,కిరణ్ రెడ్డి,వేణు నాయక్,బి.సత్యనారాయణ,కే.వేణు,రెవిన్యూ సిబ్బంది,వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల డే ని ఘనంగా నిర్వహించిన భారతీయ విద్యార్థి మోర్చా





కామారెడ్డి, జూలై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజర్వేషన్ల డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగాల్లో సమాన అవకాశాల కల్పన కోసం జరుగుతున్న రిజర్వేషన్ల సూత్రాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విట్టల్ మాట్లాడుతూ “రిజర్వేషన్ అనేది వెనుకబడిన తరగతులకు పురోగతికి ఒక సాధనంగా పనిచేస్తోంది. ఇది సాధారణ ప్రతిభను తగ్గించేది కాదు, అవకాశాలను సమంగా పంచే ఒక విధానమని అన్నారు. మహారాష్ట్రలోని కొల్హాపూర్ రాష్ట్రానికి చెందిన శాహూజీ మహారాజు ఒక గొప్ప సమాజసేవకుడు, సామాజిక న్యాయ పరుడు మరియు విద్యాభివృద్ధికి కట్టుబడిన రాజు. ఆయన అసలు పేరు యశవంతరావ్ గాఈక్వాడ్, కానీ 1894లో కొల్హాపూర్ రజవాడకు దత్తత తీసుకున్న తరువాత శ్రీ శహాజీ రాజే సాహు మహారాజు గా పిలవబడ్డారు.1902లోనే ఆయన దళితులు, వెనుకబడిన తరగతులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేసిన తొలి పాలకుడు.ఇది భారతదేశ చరిత్రలో మొదటి రిజర్వేషన్ విధానం.అన్ని వర్గాల ప్రజలకూ విద్యను అందుబాటులోకి తేవడానికి పలు పాఠశాలలు, హాస్టళ్లు నెలకొల్పారు.బాలికల విద్యకు పెద్దపీట వేశారు.అంబేద్కర్ గారి విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందించిన మహారాజు. అంబేద్కర్ గారు ఆయనను “ధర్మవీర”గా ప్రశంసించారు. సాహు మహారాజు నియమించిన రిజర్వేషన్ విధానాలు, విద్యా విధానాలు తదితరాలు భారత రాజ్యాంగానికి దిశానిర్దేశకంగా నిలిచాయి. ఆయనను భారత రిజర్వేషన్ చరిత్రలో పితామహుడు అనే గుర్తింపు ఇచ్చారు. అందుకే ప్రతి ఒక్కరూ సాహుమహరాజ్ యొక్క చరిత్రను తెలుసుకొని ఆయన నచ్చిన బాటలో నడవాలి అన్నారు. ప్రభుత్వాలు కూడా రిజర్వేషన్లు ప్రతి ఒక్కరి అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కిష్టయ్య, లెక్చరర్లు చంద్రశేఖర్, శ్రీనివాసరావు ,సత్యం, రవి, భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు శివ ,మనోజ్, మమత, రేణుక ,తదితరులు పాల్గొన్నారు

# కౌశిక్ రెడ్డికి మతిభ్రమిస్తే మెంటల్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలి

- బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కౌశిక్ పిచ్చి కలలు కంటున్నాడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం
- జరగబోయే పరిణామాలకు బీఆర్ఎస్ నాయకత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- కౌశిక్ రెడ్డి వ్యవహారంపై పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు



కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 26:హుజురాబాద్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తూ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ నేడు మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద చేసిన నిరాధార ఆరోపణలను జిల్లా కాంగ్రెస్ పక్షాన, జిల్లాకు చెందిన శాసనసభ్యులుగా తీవ్రంగా ఖండిస్తున్నాం.ఫోన్ టాపింగ్ పాల్పడింది, దానిని తెలంగాణకు పరిచయం చేసిందే బిఆర్ఎస్ ప్రభుత్వం,ఫోన్ టాపింగ్ ద్వారా రాజకీయ మంత్రులను, రాజకీయ నాయకులను, సినీ నటుల ఫోన్లను, కాంట్రాక్టర్ల ఫోన్లను హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ఎవరిని వదలకుండా ట్యాప్ చేశారు.టెర్రరిస్టుల నెపంతో ఫోన్ టాపింగ్ కు పాల్పడినారు, ప్రభుత్వానికి, కోర్టులకు దొరకకుండా జాగ్రత్తపడి ఆధారాలను, రికార్డులను ధ్వంసం చేశారు,ఏదో విధంగా వార్తల్లో నిలవాలని దురుద్దేశంతో కౌశిక్ రెడ్డి ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారు.ప్రతి మనిషికి కొన్ని హద్దులు ఉంటాయి, సొంత భార్య ఫోన్లను టాపింగు చేసిన నీచ చరిత్ర బిఆర్ఎస్ నాయకులదికౌశిక్ రెడ్డికి మతి భ్రమిస్తే మెంటల్ ఆసుపత్రి వెళ్లి వైద్యులను సంప్రదించాలి, పిచ్చి ముదిరితే ప్రజలే నిన్ను తరిమి కొడతారు.నీపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని జైలుకు పంపడం ఖాయం రేవంత్ రెడ్డి ఆయన జీవితంలో ఎంతో కష్టపడి సామాన్య కార్యకర్త స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన గొప్ప నేత కేటీఆర్ ఫామ్ హౌస్ పై డ్రోన్ ఎగురవేశారని రేవంత్ రెడ్డి గని 14 రోజుల రిమాండ్ పంపినారు.రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు ఉంటే చూపించాలి, జడ్పిటిసి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు 26 సంవత్సరాల ప్రస్థానంలో ఆయన తన గొప్ప వ్యక్తిత్వంతో ఎదిగినారు తప్ప నీలా లుచ్చా రాజకీయాలు చేయలేదు కెసిఆర్ కేటీఆర్ దగ్గర మార్కులు పొందడానికి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై ఆరోపణలు చేస్తున్నాడు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పిచ్చి కలలు కంటూన్నాడు అని అన్నారు.

## ● మేడిపల్లి సత్యం గారు మాట్లాడుతూ..

పాడి కౌశిక్ రెడ్డి పిచ్చి కుక్క కరిచినట్లుగా మాట్లాడుతున్నాడు, ఒక ఎమ్మెల్యేగా కాకుండా ఒక వీధి రౌడీలాగా కళ్ళు కాంపౌండ్లో మాట్లాడుకునే చిల్లర వెధవలాగా మాట్లాడుతున్నాడు, కౌశిక్ రెడ్డి వ్యవహారంపై తక్షణమే శాసనసభ స్పీకర్ జోక్యం చేసుకొని ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయవలసిందిగా మేము స్పీకర్ ని సవినయంగా వేడుకుంటున్నాము. స్పీకర్ స్పందించకుంటే అసెంబ్లీ ఎదుట గాంధీ విగ్రహం సాక్షిగా నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనకాడము.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మద్దతుతో కొనసాగుతున్న ముఖ్యమంత్రి పట్ల కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చాలా మంది మనోభావాలు దెబ్బతిసే విధంగా ఉన్నాయి బిఆర్ఎస్ పార్టీకి మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలే చివరి ఎన్నికలు, బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని కౌశిక్ రెడ్డి పగటి కలలు కంటున్నారు, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో చోటు లేదు నిరాధార, నిబద్ధతలేని ఆరోపణలు చేయడం కౌశిక్ రెడ్డి మానుకోవాలిసాక్షాత్తు ఒక ముఖ్యమంత్రి పట్ల ఈ విధంగా మాట్లాడితే నేటి యువతకు ఎలాంటి మెసేజ్ ఇస్తున్నాడో ఒకసారి ఆలోచించాలి.మా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, తెలంగాణ ప్రజానీకం కౌశిక్ రెడ్డి పట్ల తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు, కౌశికి రెడ్డి తన పద్ధతి మార్చుకోకపోతే బట్టలు ఊడదీసి కొట్టవలసి వస్తుంది.ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.జరగబోయే పరిణామాలకు బిఆర్ఎస్ నాయకత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరుపట్ల క్రిమినల్ కేస్ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలైన మేము నేడు పోలీస్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తున్నాం.కేవలం 20 సంవత్సరాల లోపల ఏ ముఖ్యమంత్రి కి లేని రికార్డు సృష్టించి జెడ్పిటిసిగా, శాసనమండలి సభ్యునిగా, శాసనసభ్యులుగా ఎంపీగా, ముఖ్యమంత్రి హోదా వరకు ఎదిగిన రేవంత్ రెడ్డి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అలాంటి ముఖ్యమంత్రి వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా ఆరోపణలు చేస్తే ఎవరు సహించడానికి సిద్ధంగా లేరు.కౌశిక్ రెడ్డి భాష నడవడిక సభ్య సమాజం తలదించుకునేలా ఉందిరాజకీయంలో హుందాగా ఉండాలని కెసిఆర్ అన్నారు. మరి ఇప్పుడు కౌశిక్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి..బిఆర్ఎస్ పార్టీ ఇలాంటి రాజకీయాలను ప్రోత్సహించ వద్దనుకుంటే వెంటనే కౌశిక్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నాము.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఆకారపు భాస్కర్ రెడ్డి,పులి ఆంజనేయులు గౌడ్, బోనాల శ్రీనివాస్, కర్ర రాజశేఖర్, బొబ్బిలి విక్టర్, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జవ్వాజి హరీష్, గోపు మల్లారెడ్డి, మునిగంటి అనిల్, నందగిరి రవీంద్ర చారి, కొల గాని అనిల్, ఇర్ఫాన్,తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ వేడుకల్లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్



తెలంగాణ పత్రిక/ జూలై 26/ అడవిదేవులపల్లి :మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలం బాల్నేపల్లి గ్రామంలో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. బంజారాల సాంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ పండుగ వేడుకలలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, పంటలు బాగా పండి రైతన్నలకు లాభాలు అధికంగా రావాలని గిరిజన దేవతను కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కాటమయ్య బోనాల పండుగలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై 26 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్లలో కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగలో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆదిభట్ల గౌడ సంఘం అధ్యక్షులు పల్లె సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పోతురాజుల విన్యాసాలతో బోనాల ఊరేగింపు భక్తి శ్రద్ధలతో ఉత్సాహభరితంగా జరిగింది.అనంతరం మర్రి నిరంజన్ రెడ్డి కంఠమహేశ్వర స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గౌడన్నల కుల దైవం కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య) చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,పాడిపంటలతో,అష్ట ఐశ్వర్యాలతో,సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈ సి శేఖర్ గౌడ్,పల్లె గోపాల్ గౌడ్,భూపతి గల్ల మహిపాల్,మాజీ సర్పంచ్ దేవర యాదయ్య,భూపతి గల్లా రాజు,సాయిబాబాగౌడ్,ఆదిభట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె రజనీకాంత్ గౌడ్,రఘువీర్ గౌడ్,నరేందర్ గౌడ్, పాండురంగారెడ్డి,కోరే కలమ్మ జంగయ్య ,శ్రీనివాస చారి,జం గయ్య, అమరేందర్,నరసింహ,లక్ష్మణ్,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నియోజకవర్గం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి కరాటే వేణు



(తెలంగాణ పత్రిక జులై 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :వాతావరణ శాఖ తాజా హెచ్చరికల ప్రకారం, రాబోయే మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఈ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలలో నీటి ముంపు, ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు, భవనాల పతనం వంటి ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉంది. ప్రజలకు సూచనలు: అత్యవసరమైతే తప్ప బయటకు రాకండిచిన్నపిల్లలు, వృద్ధులు ఇంట్లోనే ఉండేలా చూడండివంతెనలు, కరకట్టలు దాటేటప్పుడు జాగ్రత్త వహించండి విద్యుత్ స్తంభాలు, పురాతన భవనాలు దగ్గరకి వెళ్ళకండివర్షపు నీటిలో నడవకండి ఇది ప్రమాదకరం కావచ్చుఅధికారుల సూచనలను పాటించండి, అపోహలకు లోనవకండి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, తమ సురక్షితతకు ప్రాధాన్యత ఇవ్వాలని మనవి చేస్తున్నాం.ప్రజల సహకారంత్తో పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు.

## ఏజే ఆర్ ఫౌండేషన్ అధినేత అర్థిక సహాయం అందజేతలి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 26 :యాదాద్రి భువనగిరి జిల్లా:- వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన దాసోజు సుక్కు బాయి గారు చాలా చాలా నిరుపేద కుటుంబం , మానసికంగా ఇబ్బంది పడుతూ ఒక చిన్న రూమ్(చాలా ఘోరమైన పరిస్థితి) తనకంటూ ఎవరూ లేరు తన భర్త కూడా చనిపోయాడు , ఒక్కతే జీవనం సాగిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ. తను ఉండడానికి ఇల్లు కూడా లేదు చాలా బాధపడుతూ మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురై మరణించారు తన అంత్యక్రియలకు అని ఫోన్ కాల్ ద్వారా సమాచారం తెలిసిన వెంటనే ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి గారు మాట్లాడి వెంటనే టీముని పంపించి (5000 వేల రూపాయలు ) అందజేశారు..
ఈ కార్యక్రమంలో లింగరాజు పల్లి గ్రామ ప్రముఖులు, యువత , తదితరులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



కామారెడ్డి ,జూలై 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి పట్టణం 22 వ వార్డు పరిధిలో గల డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశీలించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డికామారెడ్డి పట్టణ పర్యటనలో భాగంగా 22 వార్డులో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలను పరిశీలించి అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.డ్రైనేజీ, త్రాగు నీరు, రోడ్డు, పారిశుధ్యం వంటి సమస్యలు ఉన్నట్లు శాసన సభ్యుని దృష్టికి తీసుకు వచ్చిన కాలని వాసులు. అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే కాలని వాసులకి చెప్పడం జరిగింది.

## నియోజకవర్గ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి ఇమామ్



(తెలంగాణ పత్రిక జులై 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :తీవ్ర వర్షాల నేపథ్యంలో రాబోయే మూడు రోజులు వర్షాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా అని వాతావరణ శాఖ హెచ్చరించింది ఈ నేపథ్యంలో ప్రజలు అవసరమైతేనే రోడ్ల మీదకి రావాలని వంతెనలు కరకట్టలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లలు పెద్దవాళ్లు బయటికి రాకుండా ఇంట్లోనే ఉండాలని పలు సూచనలు చేసినారు ఎలక్ట్రికల్ స్తంభాలు పురాతన భవనాలు దగ్గరికి వెళ్ళకూడదు అందరూ అప్రమత్తంగా ఉండాలి అని ప్రజలందరికీ పలు సూచనలు చేశారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో అశ్వారావుపేట లో ఘనంగా సీపీఐ 3వ మహాసభలు

■ సిపిఐ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం





కొత్తగూడెం ఆర్ సి జూలై 26 (తెలంగాణ పత్రిక ) :భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట లో సీపీఐ 3వ మహాసభలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఎ జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చి భారీ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మహాసభలను ప్రారంభించగా, జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ప్రతినిధులను ఉద్దేశించి పార్టీ లక్ష్యాలు, దిశానిర్దేశం పై ప్రసంగించారు. ఈ మహాసభలు జిల్లా స్థాయి నాయుకులు మరియు రాష్ట్ర స్థాయి నాయకులు.. పాల్గొన్నారు ముఖ్యంగా కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపి, పార్టీ బలోపేతానికి కీలక ఘట్టంగా నిలిచాయని నేతలు అభిప్రాయపడ్డారు. శ్రేణుల్లో పోరాట స్ఫూర్తిని పెంచేందుకు మహాసభలు ఉపయోగపడినట్లు పేర్కొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in


## హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై
# వేములవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

- రాష్ట్ర ముఖ్యమంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై న్యాత నవీన్ ఫైర్



**వేములవాడ, జూలై,26, తెలంగాణ పత్రిక** :రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వాక్యాలను నిరసిస్తూ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు న్యాత నవీన్ నేతృత్వంలో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం అయిన ఫిర్యాదు చేశారు. మీడియా మరియు సామాజిక మద్యమాల్లో ఒక అత్యున్నతమైనటువంటి స్థాయిలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని టార్గెట్ చేస్తూ అసభ్యకరమైన రీతిలో ముఖ్యమంత్రి స్థాయిని అగౌరపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలును తీవ్రంగా ఖండిస్తున్నామని న్యాత నవీన్ ఫైర్ అయ్యారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజలలో అపహాలు ద్వేషాన్ని రికెత్తించే విధంగా ఉన్నాయని ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే విధంగా ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి కౌశిక్ రెడ్డి దిగజారుడుతనంతో మాట్లాడిన వ్యాఖ్యాలను పరిగణలోకి తీసుకొని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ కు వారు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, నక్క సాయి, గాసికంటి అశోక్, సందేల శశి కుమార్, షేక్ ఇర్ఫాన్, కాసర్ల భాస్కర్, ఎండి షహీద్ పాష , మల్లారం రాజేందర్, మ్యాదరి జాన్సన్, అక్కి సునీల్, పసుల నరేష్, మల్యాల ఉదయ్, దయ్యాల జాను, పసుల చందు ,సురుగు జీవన్ ,తదితరులు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశ దిన కార్యక్రమానికి హాజరై నివాళ్లులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట జులై 26 తెలంగాణ పత్రిక** :దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన చొప్పరి బాబు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం అందచేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ..వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు నెదురు రాజేందర్ మహ్మదాపురం బూత్ అధ్యక్షులు ముద్రబోయిన రాంరాజ్, ఎద్దు కృష్ణంరాజు, సీనియర్ నాయకులు గోగుల రాజిరెడ్డి,బూర్ల రవి, శ్రీరామోజు గురుమూర్తి, వాసం శంకర్, కానుగుల సురేష్, రెడ్డి శివ,ఎలకంటి నాగరాజు చొప్పరి చిరంజీవి, చొప్పరి దేవరాజు, సాంబయ్య, రవి యువమోర్చ నాయకులు ఎద్దు శ్రీధర్, తాడబోయిన వినయ్, కార్తీక్, ఎద్దు బన్నీ, సన్నీ, చిలువేరు రాకేష్, పెండ్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరంగాపూర్ మండల్ రిపోర్టర్ తోక సురేష్ కరెంట్ షాక్'తో మృతి

- సురేష్ కు టీయూడబ్ల్యూజే(ఐజేయు) నాయకుల అంతిమ వీడ్కోలు
- సురేష్ కుటుంబానికి అండగా ఉంటాం టియుడబ్ల్యూజె(ఐజేయు)







**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం:** శ్రీరంగాపురం మండల రిపోర్టర్ తోక సురేష్ కరెంటు షాక్'తో మృతి చెందారు. పెబ్బేర్ పట్టణంలో నివసిస్తున్న సురేష్ కుటుంబ సభ్యులు ఇల్లు నిర్మాణం భాగంలో మోటర్ కలెక్షన్ ఇస్తుండగా అర్థ్ దగ్గర షార్ట్ సర్క్యూట్ జరిగి కరెంట్ షాక్'తో సురేష్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధవ రావు వనపర్తి ఏరియా హాస్పిటల్ లో సురేష్ మృతదేహానికి పోస్టుమార్టం కొరకై జిల్లా సూపరిండెంట్ రంగనాథ్ దగ్గర మాట్లాడి అక్కడే ఉండి పోస్టుమార్టం సహకరించారు. యుడబ్ల్యూజె (ఐజెయు) వనపర్తి టౌన్, జిల్లా టీమ్ సురేష్ కు నివాళులర్పించి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు సురేష్ భార్యకు ధైర్యంగా ఉండాలని సురేష్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం సురేష్ అంతిమయాత్రలో పాల్గొని వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా అధ్యక్షులు మాధవరావు, వనపర్తి టౌన్ ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు (పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు) గొడుగు బాలవర్ధన్, పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

- పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ



**వేములవాడ, జూలై,26, తెలంగాణ పత్రిక** :మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పచ్చని చెట్లే ప్రగతికి మెట్లని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ అన్నారు.శనివారం వేములవాడ కోర్ట్ ఆవరణలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ తో కలిసి పాల్గొని చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. చెట్లను పెంచడం ద్వారా స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడం జరుగుతుందని, స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రతి ఒక్కరూ గడపవచ్చని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్, సీనియర్, జూనియర్ కోర్టు ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, సీనియర్ న్యాయవాదులు గుడిసె సదానందం, పొత్తూరు అనిల్ కుమార్, పర్లపల్లి అంజయ్య న్యాయవాదులు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కు ఘనంగా సన్మానం

- పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్
- ఎస్టీ బీసీ మైనారిటీల అలయ్ బలయ్..









**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 26తెలంగాణ పత్రిక** :మందకృష్ణ మాదిగ తెలంగాణ జాతి గర్వించదగ్గ బిడ్డ అన్ని ఈటెల రాజేందర్ అన్నారు.30 సంవత్సరాల క్రితం మన తెలుగు నేల మీద తూర్పున ఉదయించిన ఉద్యమానికి మందకృష్ణ నేతృత్వం వహించారు అన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.కూకట్ పల్లి బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు,మిత్ర మండలి ఆధ్వర్యంలో బోయినపల్లి మల్లారెడ్డి గార్డెన్స్ లో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భం గా మందకృష్ణ మాదిగ నేతృత్యములో ఎమ్మార్పీఎస్, దండోరా అలుపెరగని పోరాటాలు,అనేక మంది ప్రాణత్యాగం చేసిన ఫలితంగా వర్గీకరణ సాధ్యమైందితో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ని మాధవరం కాంతారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, నర్మదా మల్లికార్జున్, వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి గజమాల వేసి,సాలువ తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ బిజెపి ఇంచార్జ్ సిహెచ్ మల్లారెడ్డి, మహంకాళి జిల్లా బిజెపి అధ్యక్షుడు బి.భరత్ గౌడ్ సికిం సికింద్రాబాద్ బిజెపి ఇంచార్జ్ మేకల సారంగపాణి,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాయల్ కుమార్, ఎన్.నాగభూషణ్ రెడ్డి, బి.ఎన్ శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టి, బిసి,మైనారిటీ,ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఇట్టిక శ్రీకృష్ణ,అజిత్, మాదిగ దండోరా,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు,వెం కటేష్,ఎంవై అశోక్,వరంగల్ శీనన్న,మిట్టపల్లి సురేందర్, గంగమ్మ వారి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి బాటలో మరిపెడ 3 కోట్ల పనులకు శ్రీకారం

- ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్







**డోర్నకల్ జులై 26(తెలంగాణ పత్రిక)** :తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు మరిపెడ ఆర్టీసీ బస్టాండు నందు శ్రమదాన కార్యక్రమాన్నీ ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్ మాట్లాడుతూ మరిపెడ అభివృద్ధి బాటలో పరిగెడుతుందని, ప్రతి ఒక్క నాయకుడు తమ గ్రామాలలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నిరూపిస్తూ, మరిపెడ మండలంలో శుక్రవారం సుమారు ?3 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమాలు ప్రజల చిరకాల స్వప్నాలను సాకారం చేస్తాయని పలువురు హర్షం వ్యక్తం చేశారు.మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకుల తండా వద్ద పెద్ద చెరువు ట్యాంక్ బండ్ను అభివృద్ధి చేయడానికి ?2 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేశారు. ఈ చెరువు అభివృద్ధి అక్కడి ప్రజలకు కనుల పండువలా మారనుంది. అదేవిధంగా, ఆకేరు వాగుపై ఉల్లేపల్లి వద్ద ఉన్న చెక్ డ్యామ్ మరమ్మతుల కోసం ?44.45 లక్షలు, పురుషోత్తమగూడెం గ్రామ పరిధిలోని చెక్ డ్యామ్ మరమ్మతుల కోసం ?49.30 లక్షలతో పనులు ప్రారంభించారు. ఈ మరమ్మతులు రైతులకు సాగునీటి కష్టాలను తీర్చి, భూములను సస్యశ్యామలం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అన్న నినాదంతో ముందుకు వెళ్తున్న తమ ప్రభుత్వం, రేషన్ కార్డులు పంపిణీ చేసి ఒక గొప్ప ఘనతను సాధించిందని అన్నారు. అందరికీ అన్నీ అందాలి అన్న ఉద్దేశంతో, ఎటువంటి పార్టీ వివక్ష లేకుండా ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పునరుద్ఘాటించారు. ప్రజల అభ్యున్నతే తమ ధ్యేయమని వారు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ నందన్, మున్సిపల్ సిబ్బంది, ఆర్ అండ్ బి శాఖ ఏ ఈ, డి ఈ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభినవరెడ్డి, మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, కాంట్రాక్టర్ అఫ్జల్, రామ్ లాల్ నాయక్,ఐలమల్లు,షేక్ తాజుద్దీన్, షేక్ అఫ్జల్, విసారపు శ్రీ పాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష గౌడ్, బోడ రమేష్ నాయక్, నల్లు శ్రీకాంత్ రెడ్డి, అప్సర్, అలువాల ఉపేందర్, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ వీరన్న , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నలుగురు నిందితులు అరెస్ట్

- నిందితుల నుండి ఆటో,టాంక్ వాల్వ్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్సై సైదిరెడ్డి



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 26:** మిర్యాలగూడ మున్సిపాలిటీ స్క్రాప్ దొంగతనము చేసిన నిందితులను అరెస్టు చేసిన మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసు.నేరస్తుల వివరాలు:ఏ 1- కేదరీ కోటేశ్, ఏ 2- కత్తుల సాయి కుమార్, ఏ 3- ఉబ్బపల్లి వేణు, ఏ 4- ఈగలా రాకేష్ నలుగురు నిందితులు మిర్యాలగూడ గాంధీనగర్ కు చెందిన యువకులు,2025 జూలై 23 రాత్రి సమయములో పాత మార్కెట్ యార్డ్ నందు గల వాటర్ టాంక్ వాచ్ రూమ్ నందు దాచబడిన సుమారు టన్ను బరువు కలిగిన రూ 80,000/- విలువ చేసే పాత వాటర్ టాంక్ వాల్వ్ ను కేదారి కొటేశ్ కు చెందిన ఏపీ 24 వై 8001 నెంబరు కలిగిన ఆటో లో దొంగతనము చేసి, అట్టి వాల్వ్ ను స్క్రాపు షాపులో అమ్ముకోవడానికి మార్కెట్ యార్డ్ నందు గల కంప చెట్ల పొదలలో దాచి,జూలై26 నాడు ఉదయం 07.00 గంటల సమయములో అట్టి వాల్వ్ ను అమ్ముటకు అదే ఆటో లో తీసుకు వెళ్తూ, రాజీవ్ చౌక్ నందు వాహన తనిఖీ చేస్తున్న మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసు వారికి పట్టుబడనైనది.నిందితుల నుండి 350 ఎం ఎం వాటర్ టాంక్ వాల్వ్ (రూ 80,000/-),
ఆటో ఎపి 24 వై 8001 (మహీంద్రా చాంప్) స్వాధీనం. క్రైమ్ నెంబర్ 243/2015, పలు సెక్షన్ల పై కేసు నమోదు.నల్లగొండ జిల్లా ఎస్.పీ.శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డీఎస్పీ రాజశే ఖర రాజు ఆధ్వర్యంలో ఈ కేసును ఛేధించిన సిహె చ్.మో తీరామ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు,ఎస్ఐ ఏ. సైదిరెడ్డి, హెచ్ సి దైద సైదులు, కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు,ప్రసాద్ లను అభినందించారు.

# ఇంటి పేరునే వడ్డీల బాబాగా పేరు మార్చుకున్న వడ్డీల బాబా

- వడ్డీల బాబా పై కేసు నమోదు
- అనుమతులు లేకుండా ఫైనాన్స్ దందా



**కల్లూరు జూలై 26 (తెలంగాణ పత్రిక)** :ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో శనివారం అనగా 26.07.2025 న ఉదయం సమయంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. హరిత, పోలీస్ స్టేషన్ కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు కల్లూరు పట్టణంలో మహమ్మద్ హబీబ్ (వడ్డీల బాబా) తండ్రి: బిక్కన్, వయస్సు 57 సంవత్సరాలు, ముస్లిం కులం, వృత్తి ఆటో డ్రైవర్ అను వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా, సామాన్య ప్రజల ఆర్థిక అవసరాలను, అవకాశం గా మలుచుకొని, వారి యొక్క వాహనాలను అక్రమముగా అధిక వడ్డీరేట్లకు (సుమారు పది రూపాయలు) తాకట్టు పెట్టుకొని పీడిస్తున్నాడు. మరియు ముందుగా మాట్లాడుకున్న నిబంధనలు కూడా ఉల్లంఘించి మోసం చేయుచున్నాడు అన్న సమాచారం మేరకు, ఉన్నతాధికారులు ఆదేశములపై తనిఖీ చేయగా, అతడి ఇంటి వద్ద 15 ద్విచక్ర వాహనములు,4 కార్లు ఉన్నాయి. వీటి విలువ సుమారు 90 లక్షలు గల వాహనాలను జప్తి చేయడమైనది. ఎవరైనా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక వడ్డీలకు తాకట్టు వ్యాపారములు చేయడం నేరం కాబట్టి సదరు మహమ్మద్ హబీబ్ అలియాస్ వడ్డీల బాబా పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడమైనది. ఈ సందర్భంగా ఏ సి పి మాట్లాడుతూ కల్లూరు మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక వడ్డీలకు తాకట్టు వ్యాపారములు చేయువారు ఎవరైనా ఉంటే సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని, అట్టి సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యముగా ఉంచబడతాయని కల్లూరు ఏసీపి రఘు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**మోత్కూర్, తెలంగాణ పత్రిక:** మోత్కూర్ పట్టణ కేంద్రంలో ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ నూతన అధ్యక్షులుగా బోళ్ల హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా బయ్యని వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులకు అభినందనలు తెలుపుతూ పూర్వ అధ్యక్ష కార్యదర్శులు పూర్తి బాధ్యతలు అప్పచెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్ష కార్యదర్శులు దేవినేని అరవిందరాయుడు, గుమ్మిడెల్లి వెంకన్న , గౌరవ సలహాదారులు ఎస్ ఎన్ చారి, తోగటి మనోహరచారి, టీ ఉప్పలయ్య, గాదె వెంకటేశ్వర్లు, మర్రి జయశ్రీ, వారాల యాదగిరి, బయని రాజు, మనోహర్, యం సోమయ్య, ఈ. రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్, రిమాండ్ కి తరలింపు



**ముస్తాబాద్ జూలై 26(తెలంగాణ పత్రిక) :** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మందాట చందు(22) అను వ్యక్తి తన స్నేహితుడైనమనోజు దగ్గర గంజాయిని కొని అందులో నుండి కొంచెం తాగి మిగిలిన గంజాయిని అమ్ముటకు ముస్తాబాద్ శివారులోకి రాగా పోలీస్ లు అతన్ని పట్టుకుని అతని వద్ద నుండి 102 గ్రాముల గంజాయిని, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కి తరలించామని,అతని స్నేహితుడు పరారిలో ఉన్నాడని ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్ గణేష్ తెలిపారు.నిషేధిత గంజాయిని సేవించిన క్రయవిక్రయాలు జరిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.